1st Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU వెలుగు

RNI : APTEL / 2023 / 89152

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

Good for Health

Best for Readers

THE POWER OF IRK PEN

సంపుటి : 3 సంచిక : 91 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 05 ఏప్రిల్ 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు,నెల్లూరు

VOLUME : 03 ISSUE : 91 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE,NELLORE Sunday 05 April 2026 PAGES : 8 PRICE : 3/-



జగన్ ఓడిపోయినా సైకో లక్షణాలు ఇంకా పోలేదు

మంత్రి జనార్దన్ రెడ్డి ఫైర్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 04)

వైసీపీ అధ్యక్షుడు జగన్ 2024 ఎన్నికల్లో ఓటమి పాలైనా ఆయనలో సైకో లక్షణాలు ఇంకా పోలేదని, రాష్ట్రాభివృద్ధికి అడ్డంకిగా మారి నిత్యం విషం చిమ్ముతున్నారని ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచమంతా అమరావతిని ఏకైక రాజధానిగా స్వాగతిస్తుంటే, పార్లమెంట్‌లో అన్ని పార్టీలు మద్దతు తెలిపితే.. జగన్, ఆయన ముఠా మాత్రం విష ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. ▶మిగతా 2లో

వెనక్కి వెళ్లిపోయిన సాఫ్ట్‌వేర్ సంస్థల్ని మళ్లీ తీసుకొస్తున్నాం: కొల్లు రవీంద్ర



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 04)

రాష్ట్రంలో సాంకేతిక అభివృద్ధికి 27 పాలసీలు తీసుకున్నామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. గతంలో వెనక్కి వెళ్లిపోయిన సాఫ్ట్‌వేర్ సంస్థలను మళ్లీ తీసుకొస్తున్నట్లు చెప్పారు. ఏఐ డిజిటల్ టెక్నాలజీ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏఐ సమ్మిట్‌ను మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచాన్ని టెక్నాలజీ నడిపిస్తోందని 25 ఏళ్ల క్రితమే చంద్రబాబు చెప్పారని అన్నారు. “ 2014లోనే చంద్రబాబు.. డేటా సెంటర్లు, ఏఐ అంటుంటే మాకు అర్థం కాలేదు. ఇప్పుడు అనేక డేటా సెంటర్లు వస్తున్నాయి.రాష్ట్రంలో పోర్టుల నిర్మాణం వేగంగా ▶మిగతా 2లో

నా చుట్టూ కాదు..
ప్రజల చుట్టూ తిరిగితేనే పదవులు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 04)



“నా చుట్టూ తిరిగితే పదవులు రావు. ప్రజల చుట్టూ తిరగాలి. క్షేత్రస్థాయిలో బాగా పనిచేయాలి. అప్పుడే మీకు పార్టీలో, ప్రభుత్వంలో ప్రాధాన్యత పెరుగుతుంది” అని సీఎం చంద్రబాబు పార్టీ క్లస్టర్ ఇన్‌ఛార్జులకు ఉద్బోధించారు. సామాజిక వర్గాల వారీ జనాభా దామాషా ప్రకారం పదవులు భర్తీ చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో వచ్చే ప్రతి ఎన్నికల్లోనూ తెదేపా ఓటింగ్ శాతం పెరగాలని అప్పుడే మీరు బాగా పనిచేసినట్లని స్పష్టం చేశారు. తెదేపాది ఎథికల్ ఎంపవర్‌మెంట్ పాలసీ అని స్పష్టం చేశారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న క్లస్టర్ ఇన్‌ఛార్జుల శిక్షణలో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. వారితో కలిసి కూర్చొని కొంత సేపు క్లాసులు విన్నారు.

అనంతరం వారితో మాట్లాడారు. “కార్యకర్తల శిక్షణలో పాల్గొన్న ప్రతిసారి నాకు పాత రోజులు గుర్తొస్తాయి. తెదేపాకు ఉన్న క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలు, శిక్షణ వ్యవస్థ గొప్పవి. వైకాపా ప్రభుత్వం తొమ్మిది సార్లు విద్యుత్తు ఛార్జీలు పెంచి ప్రజల్ని వేధించింది. కానీ మనం గతంలో ఎప్పుడూ లేని విధంగా యూనిట్‌కు 13 పైసలు తగ్గించాం. త్వరలో యూనిట్‌కు రూ. 1.19 తగ్గిస్తాం. సూర్యఘర్ పథకం ద్వారా సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేసుకొనే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాయితీలిస్తున్నాం. మీరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి. ప్రజల్లోకి తీసుకెళ్లండి” అని చంద్రబాబు పేర్కొన్నారు.

క్లస్టర్ ఇన్‌ఛార్జుల మధ్య కూర్చొని.. నిపుణురాలు చెబుతున్న అంశాలను వింటున్న సీఎం చంద్రబాబు

ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు వినియోగించుకోండి..

పలు పథకాల్లో ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు ఉపయోగించుకొని కార్యకర్తలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఎంఎస్ఎంఈలను ఈ సందర్భంగా ఉదహరించారు. “అన్ని ఎన్నికల హామీల్ని అమలు చేశాం. మ్యానిఫెస్టోలో ఇవ్వనివి కూడా చేశాం. ఆర్థిక ఇబ్బందులున్నా...ప్రజా సంక్షేమమే ముఖ్యమని భావించాం. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు కార్యకర్తలు ఓనర్‌షిప్ తీసుకోవాలి. ▶మిగతా 2లో

గుర్రపుడెక్క తొలగింపు పనులపై అంచనాలివ్వరేం?



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 04)

కాలువల్లో గుర్రపుడెక్క, మట్టి పూడికతీత తదితర పనులకు సంబంధించి నియోజకవర్గాల వారీగా అంచనాలు తయారుచేసి, మార్చి 25 నాటికి పంపాలని కోరినా కొందరు అధికారులు ఇప్పటికీ పంపకపోవడంపై జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆగ్రహం వెలిబుచ్చారు. వైకాపా ప్రభుత్వంలో వ్యవహరించినట్లే ఇప్పుడూ చేస్తామంటే కుదరదని, తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. ▶మిగతా 2లో

ఒక్క మావిగన్ ఏల.. వేన వేల పేర్లు




(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 04)

ఫేస్‌బుక్, ఎక్స్, ఇన్‌స్టా, యూట్యూబ్ ఒకటేంటి.. సామాజిక మాధ్యమాలన్నింటా ‘మావిగన్’పై ట్రోల్స్ పేలుతున్నాయి. ప్లాన్-బిలో భాగంగా మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు కలిసేలా రాజధాని ఏర్పాటు చేసి, ‘మావిగన్’ అని పేరు పెట్టాలన్న వైకాపా అధ్యక్షుడు జగన్ ప్రతిపాదనపై ‘ఎంతసేపూ గన్‌లు, గొడ్డళ్లేనా?’ అని నెటిజన్లు ప్రశ్నలేశారు. రకరకాల సూత్రీకరణలు, చిత్రవిచిత్ర సమీకరణాలను జోడించి జగన్ ‘మావిగన్’ను కౌంటర్ చేస్తూ పేర్లను ప్రతిపాదించారు. ‘మరి మన మూడు రాజధానుల సంగతేం చేద్దామన్నా’, ‘మావయ్యా! ఎలా వస్తాయ్ మీకే ఇలాంటి ఐడియాలు’, ‘ఎవరో రాసిచ్చారు సరే, చదివే ముందైనా స్క్రిప్ట్ చూసుకోవాలి కదా?’ ▶మిగతా 2లో

అస్సాంకు చొరబాటుదారుల నుంచి విముక్తి కలిగిస్తాం

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఏప్రిల్ 04)



అస్సాంలో గిరిజన అభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మలు ప్రణాళికను సిద్ధం చేశారని, దానిని అమలుచేసేలా భాజపాకు ఓటు వేసి గెలిపించాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రాష్ట్ర ప్రజలను కోరారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గోల్‌పారా జిల్లాలోని దూధ్నోయ్, కామరూప్ జిల్లాలోని పలాశ్‌బారీలో శుక్రవారం జరిగిన వేర్వేరు ర్యాలీల్లో ఆయన ప్రసంగించారు. కాంగ్రెస్ ఎన్నడూ ఆదివాసీ మహిళను రాష్ట్రపతిని చేయలేదని, మోదీ అటువంటి పరిస్థితిని మార్చి ద్రౌపదీ ముర్మును దేశ ప్రథమ ▶మిగతా 2లో



ఆయనకు మనం ఎప్పుడూ అండగా ఉండాలి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 04)

కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కుశాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామికి మనమందరం అండగా నిలవాలని ఏపీ ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కుమారస్వామి కాపాడారని, ఆయన కేంద్ర మంత్రిగా ఉండటం మన అదృష్టమని లోకేశ్ అన్నారు. కుమారస్వామికి ఎప్పుడూ మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. కర్ణాటకలోని సింధనూరు హోసళ్లీ క్యాంపులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీకృష్ణదేవరాయ సైనిక్ స్కూల్‌ను శనివారం లోకేశ్ ప్రారంభించారు. కేంద్ర మంత్రి కుమారస్వామి, కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్‌తో కలిసి ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో లోకేశ్ ప్రసంగించారు. కర్ణాటక సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవని ఆయన కొనియాడారు. దేశం కోసం సైనికులు చేస్తున్న ప్రాణత్యాగాలను ఎప్పటికీ మర్చిపోకూడదని అన్నారు. రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు.

అమరావతిపై జగన్ పగబట్టారు.. అందుకే ‘మావిగన్’ అంటున్నారు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 04)

రాష్ట్ర రాజధాని అమరావతి విషయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ విధ్వంసం సృష్టిస్తే, ముఖ్యమంత్రి చంద్రబాబు విజయం సాధించారని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. రాజధాని పనులు తిరిగి ప్రారంభం కావడం, అమరావతికి చట్టబద్ధత ఏర్పడడం వంటి పరిణామాలతో గత వారం రోజులుగా రాష్ట్రంలోని 5 కోట్ల మంది ప్రజలు పండుగ చేసుకుంటున్నారని ఆయన అన్నారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజధాని అమరావతిపై జగన్ పగబట్టి విధ్వంసం సృష్టించారని, ఇప్పుడు ‘మావిగన్’ పేరిట మరో డ్రామాకు తెరలేపారని ఆరోపించారు.దేశంలో ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్, అయోధ్య రామమందిరం వంటి అనేక అంశాలపై రాజకీయ పార్టీల మధ్య ఏకాభిప్రాయం రాలేదని, కానీ ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి విషయంలో మాత్రం అన్ని పార్టీలు ఏకాభిప్రాయానికి వస్తే, ఒక్క వైసీపీ మాత్రమే వ్యతిరేకించిందని అచ్చెన్నాయుడు గుర్తుచేశారు. “తెలుగు జాతిపైనా, అమరావతిపైనా జగన్ కి ఎందుకంత కక్ష?” అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు ఎప్పుడూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోరని, 5 కోట్ల మంది ఆంధ్రుల ▶మిగతా 2లో

భారత నౌకాదళ శక్తికి అతిపెద్ద బలం ‘తారాగిరి’

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,ఏప్రిల్ 04)



భారత నౌకాదళం హిందూ మహాసముద్ర ప్రాంతమంతా నిరంతరం పహరా కాస్తోంది. దేశంలోని వాణిజ్యంలో 95%, ముఖ్యంగా ఇంధన రవాణా సముద్రమార్గంలోనే జరుగుతోంది. దేశ రక్షణతో పాటు సముద్ర వాణిజ్యం ఎదుర్కొంటున్న ▶మిగతా 2లో

వైసీపీ దృష్టిలో అమరావతి శాసన రాజధాని మాత్రమే

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 04)



అమరావతి రాజధాని విషయంలో వైసీపీ వైఖరిని బొత్స సత్యనారాయణ మరోసారి స్పష్టం చేశారు. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపినప్పటికీ... వైసీపీ మాత్రం తన నిర్ణయాన్ని మార్చుకోలేదు. తాజాగా బొత్స మాట్లాడుతూ... అమరావతి తమకు కేవలం శాసన రాజధాని మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. తద్వారా ‘మూడు రాజధానుల’ విధానానికే తాము కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు.

సంగరాజు మనోజ్‌ని సన్మానించిన దేవకీ వెంకటేశ్వర్లు




(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఏప్రిల్ 4)
కనిగిరి ఇటువల జాతీయ బ్రాహ్మణ యువజన కార్యదర్శిగా పదవి వచ్చిన సందర్భంగా సంగరాజు సాయి మనోజ్‌ని శ్రీశైలం దేవస్థాన పాలకమండలి సభ్యులు దేవకీ వెంకటేశ్వర్లు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు వినుపాముల రామకృష్ణ శర్మ, దేవకి సుబ్రహ్మణ్యం, గుప్తా, వాలిచర్ల అంబరీష్, గణపవరపు రవి, తదితరులు పాల్గొన్నారు.

రంగస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కందుల









(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఏప్రిల్ 4)
రాచర్ల మండలం జెపి చెరువు గ్రామ సమీపంలో ఉన్న శ్రీ నెమలిగుండ్ల రంగస్వామి వారిని శనివారం రాత్రి మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుమల అశోక్‌రెడ్డితో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనాలు అందుకున్నారు. అనంతరం గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుమల అశోక్‌రెడ్డి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి స్వామి వారి చిత్రపటాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు.

మొదటిపేజీ తరువాయి

నా చుట్టూ కాదు..

ప్రజల చుట్టూ తిరిగితేనే పదవులు

వాటిని క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలి" అని చంద్రబాబు సూచించారు. ఎన్టీఆర్ అందరికీ ఆదర్శమని...ఆయన రికార్డును ఎవరూ బ్రేక్ చేయలేరన్నారు. కార్యక్రమంలో తెదేపా మానవ వనరుల విభాగం ఛైర్మన్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు పాల్గొన్నారు.

హోరెత్తిన 'జై అమరావతి.. జై చంద్రబాబు' నినాదం

చంద్రబాబు కార్యాలయానికి రావడంతోనే పార్టీ కార్యకర్తలు, అమరావతి యువజన విద్యార్థి జేఏసీ నాయకులు 'జై అమరావతి...జై చంద్రబాబు' నినాదాలతో హోరెత్తించారు. 'మన రాజధాని-మన అమరావతి' అని రాసి ఉన్న ప్లకార్డులు ప్రదర్శించారు. అమరావతి చట్టబద్ధత బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందడానికి కృషి చేసినందుకు చంద్రబాబు, లోకేశ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. వారికి అభివాదం చేస్తూ కేంద్ర కార్యాలయంలోకి వెళ్లిన చంద్రబాబు వివిధ సమస్యలతో వచ్చిన పలువురు బాధితుల నుంచి వినతులు స్వీకరించారు. వాటిని పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.

జగన్ ఓడిపోయినా సైకో లక్షణాలు ఇంకా పోలేదు

"రాజధానిపై సాక్షి మీడియాలో జగన్ రెడ్డే ప్రశ్నలు వేసుకొని, ఆయనే సమాధానాలు చెప్పుకుంటున్నారు. గతంలో మూడు రాజధానుల పేరుతో ప్రజలను మభ్యపెట్టి ఐదేళ్లు నరకం చూపించారు. ఇప్పుడు ప్రజా రాజధానికి దేశమంతా మద్దతిస్తుంటే, వైసీపీ ఎంపీలు పార్లమెంట్ నుంచి పారిపోయారు. దీన్నిబట్టే రాష్ట్రాభివృద్ధిపై వారికున్న చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతోంది" అని మంత్రి విమర్శించారు.

రాయలసీమ ద్రోహి జగన్

రాయలసీమకు జగన్మోహన్ రెడ్డి తీరని ద్రోహం చేశారని బీసీ జనార్ధన్ రెడ్డి ఆరోపించారు. సీమకు నీళ్లిస్తే బంగారం పండిస్తారన్న సిద్ధాంతంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తుంటే, జగన్ మాత్రం అభివృద్ధికి అడ్డుపడుతున్నారని అన్నారు. "రాయలసీమ ప్రాజెక్టులపై చర్చకు రావాలని సవాల్ విసిరితే జగన్ పారిపోతున్నారు. తన ఐదేళ్ల పాలనలో రూ.12 లక్షల కోట్ల బడ్జెట్‌లో కనీసం రూ.2 వేల కోట్లు కూడా సీమ ప్రాజెక్టులకు ఖర్చు చేయని వ్యక్తి, ఇప్పుడు రాయలసీమ లిఫ్ట్ పేరుతో డ్రామాలు ఆడుతున్నారు" అని ఎద్దేవా చేశారు.కూటమి ప్రభుత్వం కేవలం 20 నెలల్లోనే రూ.8,000 కోట్లతో రాయలసీమ ప్రాజెక్టుల పూర్తికి చర్యలు తీసుకుందని మంత్రి వివరించారు. 738 కి.మీ. దూరంలో ఉన్న కుప్పానికి రూ.3,870 కోట్లతో హంద్రీనీవా నీటిని అందించిన ఘనత చంద్రబాబుదని గుర్తుచేశారు. శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులకు రూ.203 కోట్లు కేటాయించామని, అవుకు రిజర్వాయర్ పనులను పూర్తి చేసి 20 వేల క్యూసెక్కుల నీటిని తరలించామని తెలిపారు. పులివెందులకు నీళ్లు తెచ్చిన చరిత్ర కూడా చంద్రబాబుదేనని స్పష్టం చేశారు.

ఇసుక దోపిడీకి 39 మంది బలి

జగన్ పాలనలో ఇసుక దోపిడీ, నిర్వహణ లోపం వల్లే అన్నమయ్య ప్రాజెక్ట్ కొట్టుకుపోయి 39 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. జీఓ 365 ద్వారా 102 సాగునీటి ప్రాజెక్టుల పనులను రద్దు చేసి, డ్యాముల మరమ్మతులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా జగన్ రాయలసీమకు అన్యాయం చేశారన్నారు. ప్రభుత్వ వేధింపుల వల్లే అల్ట్రాటెక్ వంటి పరిశ్రమలు రాష్ట్రం విడిచి వెళ్లిపోయాయని, ఇప్పుడు తాము ఓర్వకల్లును ఇండస్ట్రియల్ హబ్‌గా మార్చి లక్షల కోట్ల పెట్టుబడులు తెస్తున్నామని చెప్పారు.

కర్నూలు ఎయిర్‌పోర్ట్ కట్టింది, ఓర్వకల్లును అభివృద్ధి చేసింది టీడీపీ అయితే, ఏ సంబంధం లేని తన తండ్రి విగ్రహాలను అక్కడ పెట్టుకోవడం జగన్ నైజమని విమర్శించారు. రాయలసీమ అభివృద్ధి, సంక్షేమం కేవలం చంద్రబాబు నాయకత్వంతోనే సాధ్యమని ఆ ప్రాంత ప్రజలు బలంగా నమ్ముతున్నారని, 2024 ఎన్నికల్లో బుద్ధి చెప్పినా జగన్ తీరు మారలేదని అన్నారు.

గుర్రపుడెక్క తొలగింపు పనులపై అంచనాలివ్వరేం?

నియోజకవర్గాల వారీగా అంచనాల్ని ఆదివారం లోగా పంపాలని, లేదంటే అమరావతి వచ్చి వివరణ ఇవ్వాలని స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన విజయవాడలోని క్యాంపు కార్యాలయం నుంచి చీఫ్ ఇంజినీర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 'గుర్రపుడెక్క, పూడికతీత పనుల్ని ఏప్రిల్, మే నెలల్లో మాత్రమే చేయగలం. తర్వాత ఖరీఫ్ మొదలవుతుంది. ముందుగానే అంచనాలు తయారు చేసి ఆర్థికశాఖ అనుమతులు పొందితే సీజన్ మొదలయ్యేలోగా పనులు పూర్తి చేయొచ్చు' అని మంత్రి గుర్తుచేశారు. 'వైకాపా ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో కనీసం నిర్వహణ పనులు కూడా చేపట్టకపోవడంతో ఆయకట్టు చివరి భూములకు నీరందక రైతులు ఇబ్బంది పడ్డారు. ఈ ప్రభుత్వం ప్రతి ఎకరాకూ నీరందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అధికారులు నిర్లక్ష్యం వదిలి గడువులోగా అంచనాలు పంపాలి. సీజన్ మొదలయ్యేలోగా పనులు చేపట్టి నాణ్యతతో పూర్తి చేయాలి' అని స్పష్టం చేశారు.

ఒక్క మావిగన్ ఏల.. వేన వేల పేర్లు

'ఈ వారం వచ్చిన కొత్త ఐడియా ఇదా? దీనికోసం బెంగళూరు నుంచి రావాలా?', 'మరిన్ని ప్రెస్‌మీట్లు పెట్టి ప్లాన్-సి టూ ప్లాన్-జడ్ వరకూ చెప్పండి' అంటూ చురకలేశారు. 'మేమేం పాపం చేశాం? మా జిల్లా, మా ఊరి పేరు కూడా కలిసేలా రాజధానికి నామకరణం చేయండి' అంటూ పంచ్‌లు విసిరారు. రాష్ట్రానికి రాజధాని అనే పదం రాజ్యాంగంలో లేదు అన్నప్పుడు 'మావిగన్' పదాన్ని ఎక్కడ చేర్చాలి జగన్ అని ప్రశ్నించారు.

చురకల్లో పేర్ల చమక్కులు : ఇంకా నయం! జమ్మలమడుగులో జ, గుంటూరులో గన్ కలిపి గుంటూరు కేంద్రంగా 'జగన్' పేరుతో రాజధాని పెట్టమని అన్లేదు! జగ్గయ్యపేట నుంచి గుంటూరు వరకు హైవే ఉంది కాబట్టి, ఆ ప్రాంతాన్ని రాజధానిగా ప్రకటించి 'జగన్' అని పేరు పెట్టాల్సిందే. జెన్-జీ బ్యాచ్ పిల్లలకు పేర్లు పెట్టేందుకు తల్లిదండ్రులు గూగుల్‌లో వెతుకుతున్నారు. వాళ్లు జగన్‌ను సంప్రదిస్తే సరి! రప్పారప్పా.. కస్సాకస్సా అని పెట్టుకుంటే పోలా? ఇకపై మా మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు ఫ్రెండ్స్‌ను 'మావిగన్స్' అని పిలవొచ్చా?

అస్సాంకు చొరబాటుదారుల నుంచి విముక్తి కలిగిస్తాం

పౌరురాలిగా చేశారని అమిత్ షా పేర్కొన్నారు. "రాష్ట్రాన్ని చొరబాటుదారులకు కేంద్రంగా కాంగ్రెస్ మార్చింది. భాజపా అధికారంలోకి వస్తే చొరబాటుదారుల పట్ల కఠినంగా వ్యవహరించి రాష్ట్రానికి వారి నుంచి విముక్తి కలిగిస్తుంది. కాంగ్రెస్ పాలనలో గిరిజన అభివృద్ధికి కేటాయించిన బడ్జెట్ రూ.25,000 కోట్లు. గిరిజన వర్గాల అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారించిన మోదీ ప్రభుత్వం దాన్ని రూ.1.38లక్షల కోట్లకు పెంచింది. ప్రతి జిల్లాలో పాలకేంద్రాన్ని ఏర్పాటుచేయడంతో పాటు ప్రతి గిరిజన కుటుంబానికి ఒక ఆవు, గేదెను అందజేస్తుంది" అని అమిత్ షా స్పష్టంచేశారు. గిరిజన ప్రాంతాల్లో ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)ని బలవంతంగా రుద్దుతారంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాన్ని ఆయన తిప్పికొట్టారు. చొరబాటుదారులు నాలుగు పెళ్లిళ్లు చేసుకోకుండా యూసీసీ అమలుతో అడ్డుకుంటామని అమిత్ షా హామీ ఇచ్చారు.

వెనక్కి వెళ్లిపోయిన సాఫ్ట్‌వేర్ సంస్థల్ని మళ్లీ తీసుకొస్తున్నాం: కొల్లు రవీంద్ర

జరుగుతోంది. మత్స్యకారుల జీవితాలు బాగుపడకుండా వైకాపా కుట్రలు చేస్తోంది. వాటిని ఛేదిస్తూ అన్ని ఫిషింగ్ హార్బర్లు పూర్తి చేసి తీరుతాం. పరిశ్రమలు వచ్చి తీరప్రాంత ప్రజలు బాగుపడటం వైకాపాకి నచ్చట్లేదు. పొరుగు రాష్ట్రాల బోట్లను అడ్డుకునేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. వైకాపా కుట్రపూరితంగా మత్స్యకారులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోంది. పెట్టుబడులను అడ్డుకుంటూ వారి మధ్య చిచ్చుపెట్టేలా ప్రయత్నిస్తోంది. రాష్ట్ర మత్స్యకారులకు ఎలాంటి సాయం చేసేందుకైనా ప్రభుత్వం సిద్ధంగా ఉంది" అని కొల్లు రవీంద్ర అన్నారు.

అమరావతిపై జగన్ పగబట్టారు.. అందుకే 'మావిగన్' అంటున్నారు

భవిష్యత్తును దృష్టిలో పెట్టుకునే పనిచేస్తారని స్పష్టం చేశారు.2014లో రాష్ట్ర విభజన జరిగినప్పుడు రాజధాని లేకుండా రాష్ట్రాన్ని అడ్డగోలుగా విడదీశారని, అప్పుడు కాంగ్రెస్‌లో కీలకపాత్ర పోషించిన వైసీపీ నేతలు రాష్ట్రానికి రాజధానిని సాధించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. 2014లో ప్రజలు విచక్షణతో చంద్రబాబును గెలిపించారని, ఆయన అధికారంలోకి రాగానే 13 గంటల పాటు శాసనసభలో చర్చించి, అన్ని పార్టీల ఆమోదంతోనే అమరావతిని రాజధానిగా ఎంపిక చేశారని వివరించారు. అప్పుడు ఇదే జగన్, నిండు సభలో అమరావతికి సంపూర్ణ మద్దతు తెలిపి, తాను కూడా ఇక్కడే ఇల్లు కట్టుకుంటానని చెప్పారని గుర్తుచేశారు.

కానీ 2019లో 'ఒక్క అవకాశం' అంటూ ప్రజలను మాయమాటలతో నమ్మి అధికారంలోకి వచ్చాక, జగన్ తన మాట మార్చారని అచ్చెన్నాయుడు మండిపడ్డారు. అమరావతిని శ్మశానం, ఎడారితో పోలుస్తూ, ఒక కులానికే రాజధాని కడుతున్నారంటూ విష ప్రచారం చేశారని ఆరోపించారు. రాజధానిలో అవినీతి జరిగిందని ఆరోపణలు చేసినా, ఒక్కటీ నిరూపించలేకపోయారని అన్నారు. అమరావతి అనేది ప్రభుత్వ సొమ్ము ఒక్క రూపాయి కూడా ఖర్చులేని సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ అని, ఈ విషయాన్ని ప్రజలకు తెలియకుండా తప్పుడు ప్రచారం చేశారని విమర్శించారు. రాజధాని కోసం 29 వేల మంది రైతులు స్వచ్ఛందంగా 34 వేల ఎకరాల భూమి ఇస్తే, వారి త్యాగాన్ని జగన్ అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు.

మూడు రాజధానుల పేరుతో మూడు ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి ప్రజలను మోసం చేశారని, కానీ ఏ ఒక్క ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేయలేదని దుయ్యబట్టారు. విశ్వసనీయత గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదని అన్నారు. ఇప్పుడు 'మావిగన్' పేరుతో మరో కొత్త నాటకానికి తెరలేపారని, ప్రజలు మరోసారి తిరగబడితే రాజకీయాల్లోనే లేకుండా చేస్తారని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి పనులు మళ్లీ వేగవంతం అయ్యాయని, తెలుగు ప్రజల భవిష్యత్తు అయిన అమరావతి ఏకైక రాజధానిగా కొనసాగుతుందని, దాని ద్వారానే అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

భారత నౌకాదళ శక్తికి అతిపెద్ద బలం 'తారాగిరి'

భద్రతాపరమైన సవాళ్లను అధిగమించడానికి నేవీ బహుముఖంగా పనిచేయాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. ఉద్రిక్తతలు పెరిగినప్పుడల్లా వాణిజ్య నౌకలు, ఆయిల్ ట్యాంకర్లకు భద్రత ఇచ్చేందుకు నౌకాదళం రంగంలోకి దిగుతోంది. వాణిజ్య మార్గాలను రక్షించడానికి అవసరమైన ప్రతిచర్య తీసుకోవడానికి సిద్ధంగా ఉంది' అని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. విశాఖలోని తూర్పు నౌకాదళ ముఖ్యకేంద్రంలో 'సముద్రశక్తి నౌక'గా నిర్మితమైన 'ఐఎన్ఎస్ తారాగిరి'ని రక్షణమంత్రి జాతికి అంకితం (కమిషన్) చేశారు. అనంతరం మాట్లాడుతూ.. తారాగిరి యుద్ధనౌక జలప్రవేశం భారత నౌకాదళ శక్తికి అతిపెద్ద బలమని, భారత సముద్ర ఆధిపత్యానికి ఇదో కీలక ఘట్టమని అన్నారు. దీని నిర్మాణంలో 75% స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించారని తెలిపారు. ఇందులో బ్రహ్మోస్‌తో కలిపి అత్యాధునిక రాడార్, సోనార్, మిసైల్ వ్యవస్థలున్నాయన్నారు.

జలప్రవేశం చేసిన ఐఎన్ఎస్ తారాగిరి యుద్ధనౌక

డిజిటల్ భద్రతకూ రక్షణ

'ఆధునిక డిజిటల్ యుగంలో ప్రపంచంలో అత్యధిక డేటా సముద్రగర్భ ఇంటర్నెట్ కేబుళ్ల ద్వారా ప్రయాణిస్తుంది. వాటికి నష్టం కలిగితే ప్రపంచశాంతికి భంగం కలగవచ్చు. అందుకే సముద్రతీర రక్షణతో పాటు, సబ్ సీ కేబుళ్లను కాపాడుకోవడం కీలకం. మన జాతీయ ప్రయోజనాలతో ముడిపడి ఉన్న కీలక సముద్రమార్గాలు, డిజిటల్ మౌలిక సదుపాయాలకూ రక్షణ కల్పించాలి. ఈ ప్రయత్నాల్లో భారత నౌకాదళం చురుగ్గా నిమగ్నమైంది' అని మంత్రి పేర్కొన్నారు.

బడ్జెట్ నిధుల వినియోగంపై పూర్తి అవగాహన ఉండాలి

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 4)
ప్రభుత్వం కేటాయించే బడ్జెట్ నిధులు ఎక్కడ, ఎలా ఖర్చు అవుతున్నాయన్న అంశంపై కింది స్థాయి అధికారుల నుంచి సామాన్య ప్రజల వరకు అందరికీ పూర్తి అవగాహన ఉండాలని వినుకొండ నియోజకవర్గ ప్రత్యేక అధికారి, సిద్ధి లింగమూర్తి అధికారులను ఆదేశించారు. వినుకొండ నియోజకవర్గ స్థాయి బడ్జెట్ 2026-27 కేటాయింపులపై జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ప్రభుత్వ నిధుల ఖర్చులో పారదర్శకత పెరగాలంటే నిధుల వినియోగంపై గ్రామీణ స్థాయి నాయకులకు, ప్రజలకు స్పష్టత ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత ఆర్థిక స్థితిగతులు, రాబడి, ఖర్చుల మధ్య ఉన్న వ్యత్యాసం వంటి అంశాలను సామాన్యులకు సైతం అర్థమయ్యేలా వివరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. బడ్జెట్ లోటును అధిగమించేందుకు, నియోజకవర్గ అభివృద్ధికి ప్రజల సహకారం ఎలా పొందాలో ఆలోచించాలని సూచించారు. నియోజకవర్గంలోని దాదాపు 42 శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఎంపీడీఓలు, వ్యవసాయ, వెటర్నరీ, ఐసీడీఎస్ వంటి శాఖల అధికారులు వారి వారి విభాగానికి సంబంధించిన నిధుల కేటాయింపులపై దృష్టి సారించాలన్నారు. గత వారం పది రోజులుగా జరిగిన చర్చల వల్ల అభివృద్ధి కార్యక్రమాలపై ఒక స్పష్టత వచ్చిందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే వారం జరగబోయే సమీక్షా సమావేశానికి ప్రతి రూపాయి లెక్కలతో సిద్ధంగా ఉండాలని అధికారులను కోరారు. ముఖ్యంగా నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి పనులపై భరోసా కల్పించేలా అధికారుల పనితీరు ఉండాలని ఆయన స్పష్టం చేశారు.

ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు ప్రజలకి తెలియాలి : మక్కెన

వినుకొండ నియోజకవర్గ బడ్జెట్ 2026-27 కేటాయింపుల పై అవగాహన సదస్సు వినుకొండ నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కోసం ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలన్నదే ముఖ్యమంత్రి ఆశయమని జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పేర్కొన్నారు. వినుకొండలో శనివారం జరిగిన బడ్జెట్ 2026-27 కేటాయింపుల సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ నిధులను ఏ విధంగా ఖర్చు చేస్తున్నామన్నది ప్రతి గ్రామంలోని సామాన్య ప్రజలకు కూడా తెలియాలని, తద్వారా పారదర్శకత పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గత 40 ఏళ్లలో నిధుల కేటాయింపులపై ఇంత కింది స్థాయి వరకు వచ్చి చర్చించిన సందర్భాలు లేవని, ఇది ఒక విసూత్నమైన అడుగు అని కొనియాడారు. ముఖ్యంగా 44 శాఖలకు సంబంధించి, పంచాయతీరాజ్, మైనర్ ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్ వంటి కీలక విభాగాలకు గత ఏడాది ఎంత కేటాయించాం, ఈ ఏడాది ఎంత కేటాయిస్తున్నామన్న అంశాలను స్పష్టంగా వివరించాలన్నారు. ఈ సమాచారాన్ని తెలుగులో ముద్రించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆయన స్పెషల్ ఆఫీసర్‌ను కోరారు. వచ్చే వారం పది రోజుల్లో చీఫ్ విప్ సమీక్షా సమావేశం నిర్వహిస్తారని, అప్పటికి అన్ని శాఖల నిధుల కేటాయింపులపై పూర్తి స్పష్టతతో ఉండాలని అధికారులను ఆదేశించారు.

ప్రత్యేక అధికారి సిద్ధి లింగమూర్తి







ప్రకాశం



మార్కాపురం



బాపట్ల

షణ్ముఖ

వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

05.04.26 ఆదివారం

జిల్లా స్థాయిలో నిర్వహణకు అధికార యంత్రాంగం చర్యలు దిశా నిర్దేశం చేసిన కలెక్టర్

జూన్‌లో పెట్టుబడిదారుల సదస్సు





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఏప్రిల్ 4)

జిల్లాలో పారిశ్రామికీకరణను మరింత వేగవంతం చేసేలా అధికార యంత్రాంగం దృష్టి పెట్టింది. జూన్ నెలాఖరులో ఈ దిశగా పెట్టుబడిదారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని నిర్ణయించింది. దీని కోసం తీసుకోవాల్సిన చర్యల పై జిల్లా కలెక్టర్ పి రాజాబాబు శనివారం ప్రకాశం భవనంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పరిశ్రమల స్థాపనకు జిల్లాలో అందుబాటులో ఉన్న భూములు, ఇతర వనరులను గుర్తించడంతోపాటు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలను పెట్టుబడిదారులకు వివరించేలా ఇప్పటినుంచే దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. పారిశ్రామిక అభివృద్ధి, యువతకు నైపుణ్య శిక్షణపై సెంచూరియన్ యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం చేసుకున్నందున ఈ సదస్సును విజయవంతం చేసేలా ఆ యూనివర్సిటీని కూడా సంప్రదించాలని చెప్పారు. వివిధ రంగాలలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతున్న పెట్టుబడిదారులను గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మదన్, నెడ్ క్యాప్ అధికారులు పాల్గొన్నారు.

వైసీపీ తప్ప దేశంలోని 19 రాజకీయ పార్టీలు అమరావతికి మద్దతు

రాష్ట్ర రాజధానిగా అమరావతి దేశంలోనే గొప్ప నగరం అవుతుంది

అమరావతి అభివృద్ధిలో కీలకంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్

మీడియాతో ఒంగోలు ఎంపీ మాగుంట

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఏప్రిల్ 4)

పార్లమెంటులోని ఉభయ సభలు ఏపీ రాజధాని అమరావతికి 19 పార్టీలు మద్దతుగా నిలవగా, కేవలం వైసీపీ పార్టీ మాత్రం అమరావతిని వ్యతిరేకించిందని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. శనివారం ఒంగోలులో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మీడియాతో మాట్లాడుతూ పార్లమెంట్‌లోని ఉభయ సభల్లో అమరావతి ఏపీ రాజధానిగా చట్టబద్ధత పొందటం, అది రాష్ట్రపతి ఆమోదానికి వెళ్లడం చారిత్రాత్మకమైన విషయం అన్నారు. ఈ పాటికే రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎంతో కష్టపడుతున్నారన్నారు. కంప్యూటర్ బేస్డ్ కంపెనీలు ఇప్పటికే అమరావతికి



తరలివస్తున్నాయన్నారు. రాష్ట్రంలోని యువత ఉజ్వల భవిష్యత్తు అమరావతితో ముడిపడి ఉందన్నారు. అతి త్వరలో 5,000 ఎకరాలలో ఎయిర్‌పోర్ట్, అభివృద్ధి చెందిన రైల్వే స్టేషన్లో, అద్భుతమైన అసెంబ్లీ భవనం, సెక్రటేరియట్, అధికారుల నివాస భవనాలతో అమరావతి నగరం ఎంతో అద్భుతంగా ఉండబోతుందన్నారు.

ఒంగోలు అభివృద్ధికి రూ. 315 కోట్లు

రాష్ట్రం అప్పుల్లో ఉన్న రాజీ లేకుండా అభివృద్ధి, సంక్షేమం

గత ఐదేళ్ల కాలంలో ఒంగోలు నగర అభివృద్ధి నిలిచిపోయింది

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు

ఘనంగా ఒంగోలు బడ్జెట్ అవుట్ రీచ్ సమావేశం

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఏప్రిల్ 4)

ఒంగోలు నగర అభివృద్ధికి రూ.315 కోట్లు బడ్జెట్ కేటాయిస్తున్నట్లు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు పేర్కొన్నారు. ఒంగోలులోని నగర మున్సిపల్ కార్యాలయంలో శనివారం బడ్జెట్ అవుట్ రీచ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో జగన్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి వెళ్లారన్నారు. దీంతో రాష్ట్ర అభివృద్ధి కి కుంటు పడిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో వస్తున్న సంపదంత జగన్ ప్రభుత్వం తీసుకువచ్చిన అప్పులకు వడ్డీలు కట్టడానికే సరిపోతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు (తరువాయి 4లో...)






బి ఆర్ నాయుడుని టీటీడీ ఛైర్మన్ పదవి నుండి వెంటనే తొలగించాలి

మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 4)

తిరుమల పవిత్రతను కాపాడాలని, వివాదాస్పద వ్యక్తి బి ఆర్ నాయుడుని వెంటనే టీటీడీ ఛైర్మన్ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ వైసీపీ అధ్యక్షులు వై ఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి అన్నా వెంకట రాంబాబు ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవం, కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువై ఉన్న తిరుమల పవిత్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అయితే పవిత్రమైన టీటీడీ ఛైర్మన్ పదవిలో బి ఆర్ నాయుడు వంటి వ్యక్తులు ఉండటం వల్ల ఆలయ ప్రతిష్టకు భంగం కలిగే ప్రమాదం ఉందన్నారు. ఆయనను వెంటనే ఆ పదవి నుండి తొలగించి, తిరుమల పవిత్రతను కాపాడాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. స్వామివారి పవిత్రత విషయంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలి

జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 4)

వేసవిని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లో జిల్లా అధికారులతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. జిల్లాలో తాగునీటి ఇబ్బందులు ఎక్కడెక్కడ తలెత్తే అవకాశం ఉంది, వాటి పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలి అని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా సాగర్ నీటి దగ్గరలో ఉన్న గ్రామాలను నీటితో నింపాలని తెలిపారు. చెడిపోయిన డీప్ బోర్ లను మరమ్మతులు చేయాలన్నారు. తాగునీటి సమస్యలు లేకుండా తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈ సురేష్ బాబు, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

(తరువాయి 4లో...)



ఒంగోలు అభివృద్ధికి రూ. 315 కోట్లు





తన అనుభవంతో అభివృద్ధిని, సంక్షేమాన్ని చూస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. 2014 నుండి 2019 వరకు ఒంగోలు నగరంలో అభివృద్ధికి బీజాలు పడ్డాయన్నారు. 2019 నుండి 2024 వరకు ఒంగోలులో జరుగుతున్న అభివృద్ధి ఎక్కడెక్కడ నిలిచిపోయాయన్నారు. 2024 ఎన్నికల తర్వాత ఒంగోలు నగరాన్ని శరవేగంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఒంగోలు నగర అభివృద్ధికి ప్రజలు పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. సమావేశంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, ఆర్డిఓ ప్రసన్న లక్ష్మి, ఒంగోలు నగర మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హోరిజోన్ పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమం









(షణ్ముఖ వెలుగు, చీరాల, ఏప్రిల్ 4)

రామన్నపేటలోని హోరి జోన్ పాఠశాల తొలి వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులు వారికి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్య అందించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. పాఠశాల ప్రారంభమైన తొలి ఏడాదిలోనే 250 మందికి పైగా విద్యార్థులు చేరడం యాజమాన్య కృషికి నిదర్శనమన్నారు. విద్య అంటే కేవలం మార్కులు మాత్రమే కాకుండా సంస్కారం, పెద్దల పట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యతా భావం కూడా అవసరమని సూచించారు. కృషి, క్రమశిక్షణతో పాటు గురువుల మార్గదర్శనం ఉంటే విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరగలరని అన్నారు.చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య సేవలను ప్రశంసిస్తూ ఆయనకు రాజకీయాల్లో విశేష అనుభవం ఉందని, ప్రజల పట్ల అంకితభావంతో సేవలందిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. గాంధారి విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని నీలిమాను ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం పాఠశాల యాజమాన్యం అతిథులను సత్కరించింది. విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ పొగడదండ రవికుమార్, డైరెక్టర్ హరిణి తదితరులు పాల్గొన్నారు.

నాగరాజుకు నివాళులర్పించిన ఎమ్మెల్యే కందుల



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 4)

శుక్రవారం పొదిలి పట్టణంలో విద్యుత్ షాక్ తగిలి తెలుగుదేశం పార్టీ బూత్ కమిటీ కార్యదర్శి బూచిరాజు నాగరాజు మృతి చెందారు. విషయం తెలుసుకున్న మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి శనివారం ఆయన నివాసానికి చేరుకున్నారు. నాగరాజు భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నాగరాజు ఎలా మృతి చెందారో స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు. పార్టీ నుంచి నాగరాజు కుటుంబానికి తెలుగుదేశంపార్టీ పూర్తి అండగా నిలుస్తుందని ఆయన చెప్పారు. ఇంకేదైనా కావాలంటే స్థానిక నాయకులతో చర్చించి తన వంతు సహాయ, సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత, మండల పార్టీ అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, న్యాయవాది స్వర్ణ వెంకటేశ్వర్లు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, ఇతర నాయకులు పాల్గొని నాగరాజుకు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

బి ఆర్ నాయుడుని టీటీడీ ఛైర్మన్ పదవి నుండి వెంటనే తొలగించాలి





వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలి

డోర్ టు డోర్ చెత్త సేకరణ నిర్వహణ చేపట్టాలి

డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియ పటిష్టంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఏప్రిల్ 4)





ఒంగోలు కార్పొరేషన్ పరిధిలో డోర్ టు డోర్ చెత్త సేకరణ సక్రమంగా నిర్వహించడంతో పాటు డ్రైనేజ్ క్లీనింగ్ ప్రక్రియ పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఒంగోలు కార్పొరేషన్ పరిధిలోని బొల్లినేనిపాలెం, కమ్మపాలెం తదితర ప్రాంతాలను ఆకస్మికంగా సందర్శించి పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. తొలుత జిల్లా కలెక్టర్ కమ్మపాలెం పరిధిలోని బొల్లినేనిపాలెంను సందర్శించి పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆ ప్రాంత ప్రజలతో మాట్లాడుతూ వారానికి ఎన్ని రోజులు ఇంటింటి చెత్త సేకరణ జరుగుచున్నది, చెత్త సేకరణకు శానిటేషన్ సిబ్బంది వస్తున్నారా లేదా, తడి చెత్త, పొడి చెత్త వేరు చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య నిర్వహణ పై జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఒంగోలు నగరంలో పారిశుధ్య నిర్వహణ కచ్చితంగా జరగాలని, నిర్లక్ష్యంగా విధులు నిర్వహించిన శానిటేషన్ సిబ్బంది పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు. ముఖ్యంగా సైడు కాలువలలో పడిన చెత్తను ఎప్పటికప్పుడు తీసేలా మురుగునీరు నిల్వకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ఒక కార్యక్రమం నిర్వహణకు సంబంధించి వాడిన ప్లాస్టిక్ గ్లాసులు సైడుకాలువలో పడి ఉండటం గమనించిన జిల్లా కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, సంబంధిత వారిపై పెనాల్టీ విధించాల్సిందిగా మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అలాగే సిసి కెమెరాలను ముఖ్య కూడళ్ళలో ఏర్పాటు చేసి పారిశుధ్య నిర్వహణ పై పర్యవేక్షణ చేపట్టాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్పొరేషన్ పరిధిలోని చెరువుకొమ్ముపాలెంను సందర్శించి పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. డోర్ టు డోర్ చెత్త సేకరణ సక్రంగా నిర్వహించడంతో పాటు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అలాగే డ్రైనేజ్ క్లీనింగ్ ప్రక్రియ పటిష్టంగా నిర్వహించాలని పంచాయతీ సెక్రటరిని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సౌత్ బైపాస్ జంక్షన్‌ను, రిమ్స్ వద్ద మెయిన్ రహదారి ప్రాంతాన్ని సందర్శించి పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. ప్రతి రోజు క్షేత్ర స్థాయిలో పర్యటించి పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్, శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ఒంగోలు మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ వైష్ణవి, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







అన్నం పరబ్రహ్మ స్వరూపం

(షణ్ముఖ వెలుగు, బద్వేలు, ఏప్రిల్ 4)






అన్నం పరబ్రహ్మ స్వరూపమని సరస్వతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ కాకా సుబ్రహ్మణ్యం యాదవ్ సతీమణి శ్యామల అన్నారు. ఈ సందర్భంగా కాకా సుబ్రహ్మణ్యం యాదవ్ తండ్రి సుబ్బరాయుడు యాదవ్ ఇటీవల మృతి చెందారు. వారి పవిత్ర ఆత్మ శాంతి చేకూరాలని శనివారం బద్వేల్ పట్టణంలోని తెలుగు గంగ కాలనీ ఆనంద నిలయం నిరాశ్రయుల ఆశ్రమంలో అనాథ వృద్ధులకు అన్నదానం, స్వీట్లు, పండ్లు, వితరణ కార్యక్రమాన్ని వారి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా నిర్వహించారు. అనంతరం ఆశ్రమం నిర్వాహకులు పిడతల రవికుమార్ మాట్లాడుతూ నేటి ఉరుకుల పరుగుల జీవితంలో కన్నవారిని మర్చిపోతున్న ఈ రోజుల్లో, సుబ్రహ్మణ్యం యాదవ్ తండ్రి జ్ఞాపకార్థం సమాజంలోని నిస్సహాయులకు అండగా నిలిచి సరస్వతి విద్యా మందిరం యజమాని ఆదర్శంగా నిలిచారన్నారు. తన తండ్రి జ్ఞాపకార్థం పురస్కరించుకొని, ఆడంబరాలకు పోకుండా అర్థవంతమైన రీతిలో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. పట్టణంలోని స్థానిక అనాథ వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులకు ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు. కేవలం భోజనమే కాకుండా, వారికి పోషక విలువలతో కూడిన పండ్లు, స్వీట్లు మరియు వివిధ తినుబండారాలను వితరణ చేశారు. ఆత్మీయంగా పలకరిస్తూ తమ చేతుల మీదుగా ఆహారాన్ని వడ్డించడం అక్కడ ఉన్న వారందరినీ కదిలించింది. “తండ్రి నేర్పిన సంస్కారమే ఈ సేవా భావం. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, పేదల ఆకలి తీర్చడం ద్వారా ఆయన ఆత్మకు శాంతి కలుగుతుందని నమ్ముతున్నామన్నారు.” సరస్వతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల యజమాని కాక సుబ్రహ్మణ్యం యాదవ్ మాట్లాడుతూ ఆసరా కోల్పోయి శేష జీవితాన్ని గడుపుతున్న వృద్ధులు, తమను పలకరించి కడుపు నిండా భోజనం పెట్టిన యాజమాన్యం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ దీవెనలు అందజేశారు.

పైవేట్ ట్రావెల్స్ బస్సుల పై తనిఖీలు నిర్వహించిన కంభం ఎస్ఐ

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు - ఎస్ఐ శివ కృష్ణారెడ్డి







(షణ్ముఖ వెలుగు, కంభం, ఏప్రిల్ 4)

మార్కాపురం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాలమేరకు కంభం మండల కేంద్రంలో రోడ్డు భద్రతను బలోపేతం చేయడంలో భాగంగా కంభం పోలీస్ శాఖ అప్రమత్తంగా చర్యలు చేపట్టింది. నేషనల్ హైవే 544డి పై రాత్రి సమయాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక నైట్ మానిటరింగ్‌లో భాగంగా, కంభం సబ్‌ఇన్‌స్పెక్టర్ శివరామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రయాణికులతో వెళ్తున్న అనేక ప్రైవేట్ ట్రావెల్ బస్సులను ఆపి, వాహనాలకు సంబంధించిన ఫిట్నెస్ సర్టిఫికెట్లు, రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇన్సూరెన్స్ డాక్యుమెంట్లు సక్రమంగా ఉన్నాయా లేదా అన్నది క్షుణంగా పరిశీలించారు. అదేవిధంగా డ్రైవర్లకు సరైన డ్రైవింగ్ లైసెన్స్ ఉందా, వాహనం నడిపే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తున్నారా అన్న విషయాలను కూడా అధికారులు జాగ్రత్తగా పరిశీలించారు. ప్రయాణికుల భద్రతే ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఎస్ఐ శివరామకృష్ణారెడ్డి, డ్రైవర్లు నిర్లక్ష్యంగా లేదా ర్యాష్ డ్రైవింగ్ చేయకుండా జాగ్రత్తలు పాటించాలని స్పష్టంగా సూచించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో వేగంగా వాహనాలు నడపడం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ఇకపై ఫిట్నెస్ పత్రాలు లేకుండా వాహనాలు నడపడం, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం, లేదా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వంటి చర్యలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై కేసులు నమోదు చేసి, అవసరమైతే వాహనాలను సీజ్ చేసే వరకు వెనుకాడబోమని తెలిపారు. ఈ తనిఖీలతో ప్రయాణికుల్లో భద్రతపై నమ్మకం పెరిగిందని, రోడ్డు ప్రమాదాలు తగ్గించడంలో ఇటువంటి చర్యలు ఎంతో కీలకమని

భూ అక్రమణలు సహించేది లేదు జాయింట్ కలెక్టర్ సంజన సింహా




(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 4)

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదని, అక్రమార్కులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా జాయింట్ కలెక్టర్ సంజన సింహా స్పష్టం చేశారు. వినుకొండ



తహసీల్దార్ కార్యాలయంలో ఐదు మండలాల రెవెన్యూ అంశాలపై నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ భూములపై ఎక్కడైనా ఆక్రమణలు జరిగినట్లు గుర్తిస్తే వెంటనే నోటీసులు జారీ చేయాలని, సదరు స్థలాల్లో ప్రభుత్వ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భూ సమస్యల పరిష్కారానికి తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ముఖ్యంగా రీ-సర్వే ప్రక్రియ, 22ఏ వివాదాలు, ఇనాం గ్రామాల సమస్యలను త్వరితగతిన కొలిక్కి తీసుకురావాలని సూచించారు. వీటితో పాటు ఇళ్ల పట్టాల పంపిణీ, అసైన్‌మెంట్ భూముల కేటాయింపు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. రెవెన్యూ శాఖలో పారదర్శకత ఉండాలని, ఎవరైనా అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా జేసీ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఐదు మండలాలకు చెందిన తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన చీఫ్ విప్ జీవీ విదేశీ పర్యటన ఘన వీడ్కోలు పలికిన ఎన్ఆర్ఐ విభాగం







(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 4)

ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ పర్యటనలను విజయవంతంగా ముగించుకున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జి వి ఆంజనేయులు స్వదేశానికి తిరుగు ప్రయాణమయ్యారు. ఈ సందర్భంగా క్రైస్ట్‌చర్చ్‌లో జి వి ఆంజనేయులు ఆయన కుటుంబ సభ్యులను ఎన్ఆర్ఐ వింగ్ ప్రెసిడెంట్ నల్లదిమ్ము కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అట్టహాసంగా వీడ్కోలు పలికారు. విదేశీ పర్యాటనలో జీవీ తో పాటు ఆయన సతీమణి లీలావతి, కుమారుడు హరీష్, కోడలు సత్య హరీష్, మనవడు ఆర్య వీర్ పాల్గొన్నారు. వీడ్కోలుకు ముందు ఏర్పాటు చేసిన ఆత్మీయ అల్పాహార విందులో ప్రవాసాంధ్రులు నేత దంపతులను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఇదే వేదికపై జివి ఆంజనేయులు కుమారుడు హరీష్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.అనంతరం హోటల్ నుంచి విమానాశ్రయం వరకు 50కి పైగా కార్లతో భారీ ర్యాలీ నిర్వహించిన ప్రవాసాంధ్రులు, తమ అభిమాన నేతకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జి వి ఆంజనేయులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుపరిపాలన గురించి వివరిస్తూ, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే ప్రవాసాంధ్రులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎన్నారైలకు ఏ అవసరం వచ్చినా తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన శ్రీకాంత్, కరుణాకర్‌లకు నల్లదిమ్ము కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటనలో తమను కలిసినందుకు పల్నాడు, ఉమ్మడి గుంటూరు జిల్లాలకు చెందిన పలువురు ఎన్ఆర్ఐలు హర్షం వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వ పాలనను ప్రశంసించారు.

మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుంది

కడలూరు బోట్ల అక్రమ చొరబాటును అడ్డుకునేందుకు ప్రభుత్వం చర్యలు

ఇతర రాష్ట్రాల బోట్లు అక్రమంగా మన జలాల్లోకి ప్రవేశించకుండా

తీర ప్రాంతంలో మెరైన్ పోలీసులు, డ్రోన్లతో నిరంతరం నిఘా

సీఎం చంద్రబాబు నాయుడు కడలిపుత్రులకు ఏ కష్టం రానివ్వరు

మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



(షణ్ముఖ వెలుగు, కొండపి, ఏప్రిల్ 4)

మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో మంత్రి మాట్లాడుతూ కడలూరు బోట్ల అక్రమ చొరబాటును అడ్డుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిపై సీఎం చంద్రబాబు నాయుడు అత్యున్నత కమిటీని నియమించి సమీక్షిస్తున్నారు. నాలుగు మెకనైజ్డ్ బోట్ల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఇతర రాష్ట్రాల బోట్లు అక్రమంగా మన జలాల్లోకి ప్రవేశించకుండా తీర ప్రాంతంలో మెరైన్ పోలీసులు, డ్రోన్లతో నిరంతరం నిఘా నిర్వహిస్తున్నాం. సీఎం చంద్రబాబు నాయుడు కడలిపుత్రులకు ఏ కష్టం రానివ్వరు. మత్స్యకారులకు వేట నిషేధ భృతి రూ. 20 వేలకు పెంచాం. సబ్సిడీకి వలలు, మోటార్ బోట్లు అందిస్తున్నాం. మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్వామి స్పష్టం చేశారు.

రాయని అత్మరావుకు ఘన సన్మానం



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఏప్రిల్ 4)

మండలంలోని ఎపిడిఓ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఏప్రిల్ 2026 నాటికి ఐదేళ్ల పదవీకాలం ముగిసిన చిన్నగంజాం గ్రామ సర్పంచ్ రాయని అత్మరావుని మండల తహశీల్దార్ జె ప్రభాకరరావు, ఎంపిడిఓ కె ధనలక్ష్మి, ఎంపిపి కోమట్ల అంకమ్మరెడ్డి అధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన వారి సేవలను కొనియాడుతూ శాలువాతో సత్కరించి ఐదేళ్ల కాలంలో వారు సాధించిన అభివృద్ధిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు, మండల పరిషత్ అధికారులు, మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సీఎం ఆదేశం - గొట్టిపాటి లక్ష్మి దిశానిర్దేశం

అమరావతి విజయం వెలుగుల జాతరగా

ఆవులమంద కొత్తూరులో ఘనంగా దీపోత్సవం

ప్రతి ఇంట దీపం వెలగాలి అన్న పిలుపు కార్యరూపం

ఎంపీడీవో సత్యప్రసాద్ ఆధ్వర్యంలో ఆవులమంద కొత్తూరులో సంబరాలు



(షణ్ముఖ వెలుగు, కురిచేడు, ఏప్రిల్ 4)

అమరావతి రాజధాని చట్టబద్ధతకు పార్లమెంట్ ఆమోదం లభించడంతో ప్రజల్లో ఉత్సాహం ఉప్పొంగుతుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు దర్శి నియోజకవర్గ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి ఆదేశాలతో సంబరాలు గ్రామాగ్రామాన విస్తరించాయి.అమరావతి విజయం ప్రతి ఇంట వెలుగుల రూపంలో ప్రతిఫలించాలి అన్న గొట్టిపాటి లక్ష్మి పిలుపుతో శనివారం దర్శి నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఇంటిలో దీపాలు వెలిగించే కార్యక్రమం చేపట్టగ, ఆదివారం ప్రతి గడప ముందర రంగోలి కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఈ నేపథ్యంలో కురిచేడు మండలంలోని ఆవులమంద గ్రామం కొత్తూరులో శనివారం దీపాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో పి హెచ్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని తమ ఇళ్లలో దీపాలు వెలిగించారు. గ్రామం మొత్తం ఒకే తాటిపైకి వచ్చి వెలుగులతో కళకళలాడుతూ అమరావతి విజయాన్ని జరుపుకుంది. ఈ కార్యక్రమం కేవలం సంబరమే కాకుండా, ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రతి గడపలో వెలిగిన దీపం అమరావతి ఆశయానికి అంకితమైందని భావోద్వేగంగా స్పందించారు. దర్శి నియోజకవర్గం అంతా ఒకే స్వరంతో అమరావతి విజయాన్ని ఘనంగా చాటుకుంటున్న నేపథ్యంలో ఈ సంబరాలు చరిత్రలో నిలిచిపోయేలా నిర్వహించబడుతున్నాయని టిడిపి వర్గాలు పేర్కొంటున్నాయి.

మార్కాపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవంగంగా రన్ ఫర్ జీసస్





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 4)

మార్కాపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. స్థానిక తెలుగు బాప్టిస్ట్ నగర్ చర్చి నుండి పూల సుబ్బయ్య కాలనీ హెర్మోన్ ప్రార్థన మందిరం వరకు రన్ ఫర్ జీసస్ కార్యక్రమమును చేపట్టడం జరిగిందని అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ రెవరెండ్ డాక్టర్ నందిగం ఫ్రాంక్లిన్ ఎఫ్రాయిమ్ గారు తెలియజేయడం జరిగింది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమమును జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రెవరెండ్ డాక్టర్ నందిగం ఫ్రాంక్లిన్ ఎఫ్రాయిమ్ గారు మరియు జిల్లా సెక్రటరీ రెవరెండ్ డాక్టర్ పులుకూరి ఆండ్రూస్ గారు రన్ ఫర్ జీసస్ కార్యక్రమమును జెండా ఊపి ప్రారంభించి రోడ్డు మార్గములో సువార్త పాటలు పాడుచు, మార్కాపురం లోని దోర్నాల సెంటర్ నందు, కోర్టు సెంటర్, ఏపీఎస్ ఆర్టీసీ దగ్గర ఉన్న అంబేద్కర్ సెంటర్, జార్జ్ ఫార్మసీ కాలేజ్ సెంటర్, పూల సుబ్బయ్య కాలనీ సెంటర్ నందు అసోసియేషన్ లోని దేవుని దాసుల ద్వారా యేసుక్రీస్తు యొక్క జననం, సిలువ త్యాగం, మరణము, పునరుద్ధానము ద్వారా సర్వ మానవాళి పాపములకు విమోచన మరియు యేసుక్రీస్తును విశ్వసించుట ద్వారా నిత్యజీవము కలుగుతుందని సువార్త ప్రకటన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రెవరెండ్ కె జాన్ అబ్రహాము గారు, జాయింట్ సెక్రటరీ రావినూతల సుధాకర్ గారు, జిల్లా అసోసియేషన్ ట్రెజరర్ రెవరెండ్ ఓత్నీయేలు మోజస్ గారు, దోర్నాల మండల పాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బుట్టి పాల్ స్పర్జన్ గారు, అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పాస్టర్ మేడిపల్లి అశోక్ కుమార్ గారు మరియు మార్కాపురం జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ లోని దేవుని దాసులు, క్రైస్తవ సంఘాల నుంచి అధిక సంఖ్యలో విశ్వాసులు, యవనస్తులు పాల్గొనడం జరిగింది.

కేజీబీవీని తనిఖీ చేసిన ఎమ్మెల్యే కందుల







(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఏప్రిల్ 4)

మండలంలోని కలుజువ్వలపాడు గ్రామంలోని కేజీబీవీ పాఠశాలను శనివారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటిగా స్కూల్‌లో వంటశాలలు సందర్శించి విద్యార్థినిలకు అందించే ఆహార మెనూ గురించి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల సిబ్బందితో మాట్లాడుతూ విద్యార్థినిలకు శుభ్రతతో కూడిన పౌష్టికాహారం అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో కలియ తిరుగుతూ తరగతి గదులను సందర్శించి బాలికలకు కొన్ని ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. బాలికలు కష్టపడి చదివి మంచి మంచి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కెజిబివి స్కూల్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బడ్జెట్ అవుట్ రీచ్ కార్యక్రమ నిర్వహణ





(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఏప్రిల్ 4)

ఆంధ్రప్రదేశ్‌లో 2026-27 రాష్ట్ర బడ్జెట్ లక్ష్యాలు, మండల నిధుల కేటాయింపులు, అభివృద్ధి కార్యక్రమాల పై ప్రజాప్రతినిధులు, అధికారులకు అవగాహన కల్పించేందుకు "బడ్జెట్ అవుట్ రీచ్ కార్యక్రమం నిర్వహించినట్లు మండల ఎంపిడిఓ కె.ధనలక్ష్మి తెలిపారు. శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు ఎంపిడిఓ కె.ధనలక్ష్మి అధ్వర్యంలో తహశీల్దార్ పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ 2026-27 అవుట్ రీచ్ ప్రోగ్రామ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తహశీల్దార్, ఎంపిడిఓ బడ్జెట్ ముఖ్యాంశాలు, మండలానికి నిధుల వినియోగం పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, మండల, గ్రామ స్థాయి ప్రజా ప్రతినిధులు, గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ యాక్ట్‌కు, సంక్షేమానికి "శిలువ" వేసిన మోడీ, చంద్రబాబు ప్రభుత్వాలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 4)

ఎస్సీ, ఎస్టీ యాక్టుకు, సంక్షేమ చట్టాలకు మోడీ చంద్రబాబు శిలువ వేస్తున్నారని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆరోపించారు. శనివారం తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం కల్పించిన దళితులు పోరాడి సాధించుకున్న ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టానికి మోడీ మరియు చంద్రబాబు ప్రభుత్వాలు తూట్లు పొడుస్తున్నారన్నారు. ఎస్సీ ఎస్టీ కేసులో హైకోర్టు కూడా యాంటీ స్పెటర్ బెయిల్ ఇవ్వకూడదని చట్టం చెబితే అగ్రకుల అరాచక శక్తులను రక్షించడానికి మోడీ చంద్రబాబు ప్రభుత్వాలు ఏడు సంవత్సరాల శిక్ష పడే వీలున్న ఎస్సీ ఎస్టీ కేసుల్లో స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపుతుందన్నారు. అధికార పార్టీ నిందతలు అయితే పోలీస్ స్టేషన్ కూడా పిలవకుండా వాళ్ళ ఇళ్లకు వెళ్లి సంతకాలు పెట్టించుకుంటున్నారు అన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు చింతాడ ఆనంద్ ఎస్సీ ఎస్టీ కేసుల్లో క్రైస్తవ మతం తీసుకున్న వారికి ఎస్సీ ఎస్టీ యాక్ట్ వర్తించదని చెప్పటం తోపాటు అమలులో ఉన్న పాత కుల సర్టిఫికెట్లు చల్లవని చెప్పటం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. ఏదైనా కుల సర్టిఫికెట్లను ఆరోపణలు వచ్చినప్పుడు మొదట జిల్లా కలెక్టర్ కి ఉంటుందన్న విషయాన్ని మరచి నియంతల సుప్రీంకోర్టు తీర్పు చెప్పటం మోడీ కను సన్నెల్లో సుప్రీంకోర్టు తీర్పు చేపట్టం సుప్రీమ్ మనువాదానికి దర్పణం అన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ అత్యాచార బాధితులకు కేంద్ర ప్రభుత్వం 49 శాతం రాష్ట్ర ప్రభుత్వం 51% ఇవ్వవలసిన



ఎస్సీ, ఎస్టీ రిలీఫ్ ఫండ్ ఎస్సీ, ఎస్టీ హత్యలు అత్యాచారాలలో గురైన మోడీ చంద్రబాబు ప్రభుత్వాలు రిలీఫ్ ఫండ్ ఇవ్వటం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులకు బ్యాంక్‌లతో సంబంధం లేకుండా ఇచ్చే ఎన్ఎస్ఎసిఎఫ్‌డిసి, ఎన్ఎస్కెఎఫ్‌డిసి, ఎన్ఎస్టిఎఫ్‌డిసి లాంటి స్వయం ఉపాధి పథకాలు కూడా మోడీ చంద్రబాబు మింగేసారన్నారు. అలాగే పరిశ్రమల స్థాపనకు బ్యాంకుల ద్వారా ఇచ్చే స్టాండ్ ఆఫ్ ఇండియా అలాగే ఖాది గ్రామీణ బోర్డు రుణాలు మంజూరు కూడా మీద్య గా మారిందన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పినట్టు ఎస్సీ వర్గీకరణ చేసామని చెబుతున్న చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన 50 ఏళ్ళు నిండిన ఎస్సీ ఎస్టీలకు వృద్ధాప్య పెన్షన్ ఇవ్వకుండా ఎస్సీ ఎస్టీలకు పంగనామాలు పెట్టారన్నారు. నక్సలైట్లతో ప్రభుత్వ చర్చలప్పుడు భూ సమస్యల పరిష్కారానికి ఏర్పడిన కోనేరు రంగారావు కమిటీ జీవోల ప్రకారం మిగులు భూములు ఎస్సీ ఎస్టీలకు ఇవ్వకుండా గత ప్రభుత్వాలు ఇచ్చిన డీకే భూముల్లో కూడా 9/77 యాక్టుకు సవరణలు చేసి లాక్ ఉంటుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్ళ కావస్తున్న దళితులకు స్మశాన భూములు కూడా ఇవ్వలేదన్నారు. రాజధాని పేరట అమరావతిలో వేలాది ఎకరాలు భూములు కొంటున్న చంద్రబాబు ప్రభుత్వం గ్రామంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వం భూములు ఇవ్వడం లేదన్నారు. జగన్ రద్దు చేసిన సంక్షేమ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రెండేళ్లయిన కనీసం రూపాయి సబ్సిడీ లోను కూడా ఎవరికి ఇవ్వలేదన్నారు . దళితులు ఉద్యమించి సాధించుకున్న రాజ్యాంగ ఆర్థిక హక్కుల్లో ప్రధానమైన ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి కాకి లెక్కలతో దేవత వస్త్రాలుగా కు టమి ప్రభుత్వం మార్చి ఎస్సీ ఎస్టీలను మభ్యపెడుతుందన్నారు. ఎస్సీ ఎస్టీల పాలిటి వజ్రాయుధమైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట కు తూట్లు పొడుస్తూ క్రైస్తవ మతం తీసుకున్న ఎస్సీలకు ఎస్సీ ఎస్టీ యాక్ట్ రిజర్వేషన్ను వర్తించవని అలాగే ఎస్సీ, ఎస్టీలకు సబ్సిడీ రుణాలు రెండేళ్లుగా ఇవ్వకుండా, స్మశాన భూములు ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వ పథకాలను నిలిపివేసి ఎస్సీ, ఎస్టీ రక్షణ, సంక్షేమ చట్టాలకు మోడీ చంద్రబాబు శిలువ వేశారని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆరోపించారు. ఈ సమావేశంలో మాల మహానాడు అధ్యక్ష కార్యదర్శులు ధారా అంజయ్య, కాకుమాను రవి, వివిధ సంఘాల నాయకులు పట్రా బంగారం, మేదికొండ మురళి, దేవరపల్లి గోపి, బొమ్మల వంశి, తదితరులు ఉన్నారు.

భీమవరంలో ఎమ్మెల్యే ఏలూరికి ఘన స్వాగతం

వాటర్ ప్లాంట్, శ్రీరామ కళ్యాణ మండపం ప్రారంభం

ఇంకొల్లులో బీమాస్ రెస్టారెంట్ ప్రారంభోత్సవం

(షణ్ముఖ వెలుగు, ఇంకొల్లు, ఏప్రిల్ 4)

మండలంలోని భీమవరం గ్రామంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పర్యటన సందర్భంగా గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. హారతులు, పూలమాలలతో ఆయనను ఆత్మీయంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు.

మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం...భీమవరం గ్రామంలో ఏర్పాటు చేసిన మంచినీటి వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రారంభించారు. గ్రామ ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా ఈ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీని ద్వారా గ్రామంలో నీటి సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.

శ్రీరామ కళ్యాణ మండపం ప్రారంభం..గ్రామంలో నిర్మించిన "శ్రీరామ కళ్యాణ మండపం"ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ మండపం ద్వారా గ్రామ ప్రజలకు వివాహాలు, శుభకార్యాలు నిర్వహించేందుకు సౌకర్యం కలుగుతుందని తెలిపారు. గ్రామాభివృద్ధిలో భాగంగా సామాజిక వసతుల ప్రాధాన్యతను ఆయన వివరించారు.

గ్రామాభివృద్ధికి కృషి...ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

ఇంకొల్లులో బీమాస్ రెస్టారెంట్ ప్రారంభం....ఇంకొల్లులో నూతనంగా ఏర్పాటు చేసిన "బీమాస్ రెస్టారెంట్"ను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రారంభించారు. స్థానిక వ్యాపారాలను ప్రోత్సహించడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు, మండల పార్టీ అధ్యక్షులు నాయుడు హనుమంతరావు, పోద వీరయ్య, శంషుద్దీన్, పాలేరు రామకృష్ణ, సురేష్, బత్తుల శ్రీనివాసరావు, కొండ్రగుంట శ్రీహరి, బాపట్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నక్కల రాఘవ, పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆజాద్, తదితరులు పాల్గొన్నారు.







నూతన తహసిల్దార్‌ను మర్యాద పూర్వకంగా కలసిన కరేడు టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు నేలటూరి ఆదాము



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 4)

మండల కేంద్రమైన ఉలవపాడు నూతన తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టినటువంటి ఏ. రవిశంకర్ ను శనివారం రోజున కరేడు టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు నేలటూరి ఆదాము మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు నేలటూరి ఆదాము, వాయిల శీను పాల్గొన్నారు.

జెఎన్‌టీయు యుకే కాకినాడలో ఘనంగా 12వ పట్టాభిషేక మహోత్సవం

విద్యార్థిని చింతపల్లి హరిని నృత్య ప్రదర్శనకు ప్రశంసలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 4)

జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం, కాకినాడ ఆధ్వర్యంలో నిర్వహించిన 12 వ పట్టాభిషేక మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఏప్రిల్ 2 న ఉదయం 11 గంటల నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమం విశిష్ట అతిథుల సమక్షంలో ఘనంగా సాగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు, ఆహ్వానితులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఒంగోలుకు చెందిన శ్రీ హర్షిణి ఇంజినీరింగ్, సాంకేతిక మహిళా కళాశాల విద్యార్థిని, ఎంసీఏ విభాగానికి చెందిన చింతపల్లి హరిని తన అద్భుత నృత్య ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకుంది. ఆమె ప్రదర్శనకు సభలోని అతిథులు, అధికారులు హర్షధ్వానాలతో ప్రశంసలు కురిపించారు. విద్యార్థిని చింతపల్లి హరిని ప్రతిభను గుర్తించి కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్, సెక్రటరీ, కరెస్పాండెంట్ గోరంట్ల కవిత, డైరెక్టర్ గోరంట్ల హర్షిత్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం శ్రీనివాసరావు, ఎంసీఏ అధ్యాపకురాలు చల్లా ఉమాదేవి, అధ్యాపకులు, సిబ్బంది అభినందనలు తెలియజేశారు. హరిని భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



గిరిజన ఆశ్రమ పాఠశాలలో 4వ వార్షికోత్సవం

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 4)

స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయుడు మాధవరావు ఆధ్వర్యంలో నాలుగవ వార్షికోత్సవం నిర్వహించారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి పి వరలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని విద్య పేదరికం దూరం చేస్తుందని, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి విజయాలు సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా సాంస్కృతి కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వి రాము, దాత కొండపి విశ్వేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జువ్వలదిన్నె పై వైసీపీ నీచ రాజకీయం అభివృద్ధిని అడ్డుకోవడమే వైసీపీ లక్ష్యం

అటానమస్ మారిటైం హబ్‌గా జువ్వలదిన్నె ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

(షణ్ముఖ వెలుగు, పర్చూరు, ఏప్రిల్ 4)

నెల్లూరు జిల్లా జువ్వలదిన్నె దేశంలోనే తొలి అటానమస్ మారిటైం షిప్ యార్డ్‌గా రూపుదిద్దుకోబోతుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. అటానమస్ మారిటైం షిప్ యార్డ్, సిస్టమ్స్ డెవలప్‌మెంట్ సెంటర్ స్థాపన ద్వారా రాష్ట్రానికి కొత్త పారిశ్రామిక దిశ నిర్దేశం అవుతుందని చెప్పారు.

రూ.45 కోట్ల పెట్టుబడి – వెయ్యి మందికి ఉపాధి

దేశీయ రక్షణ తయారీ సామర్థ్యాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా రూ.45 కోట్ల పెట్టుబడితో ఈ ప్రాజెక్ట్ అమలు చేయబడుతుందని, దీని ద్వారా వెయ్యికి పైగా యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని వివరించారు. షిప్ బిల్డింగ్, అటానమస్ సిస్టమ్స్, మెరైన్ ఇంజనీరింగ్, పరిశోధన మరియు అభివృద్ధి రంగాల్లో విస్తృత అవకాశాలు కలుగుతాయని పేర్కొన్నారు.

బ్లూ ఎకానమీ, మారిటైం ఇన్నోవేషన్‌కు ఊతం....

ఈ ప్రాజెక్ట్ ద్వారా బ్లూ ఎకానమీకి ఊతమిచ్చే మారిటైం ఇన్నోవేషన్ అభివృద్ధి చెందుతుందని, ఆంధ్రప్రదేశ్‌ను మారిటైం రోబోటిక్స్ , అటానమస్ షిప్ బిల్డింగ్ రంగాల్లో అగ్రగామిగా నిలిపే సామర్థ్యం ఉందన్నారు.

మత్స్యకారుల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు...

జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను రూ.288.80 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ల్యాండింగ్ ప్లాట్‌ఫార్మ్‌లు, వేలం హాళ్లు, వలల మరమ్మతు యార్డులు, రహదారులు, విద్యుత్, తాగునీటి వంటి ఆధునిక సదుపాయాలు కల్పించామని తెలిపారు. ఈ హార్బర్ ద్వారా 25 వేల మత్స్యకార



కుటుంబాల జీవితాల్లో భారీ మార్పులు రానున్నాయని చెప్పారు.

పడవలకు సురక్షిత వసతి–అధిక దిగుబడి...

1,250 మెకనైజ్డ్, మోటరైజ్డ్ పడవలను సురక్షితంగా నిలిపే సదుపాయం కల్పించామని, ప్రతి ఏడాది సుమారు 41 వేల టన్నుల చేపల దిగుబడి సాధ్యమవుతుందని వెల్లడించారు.

వైసీపీ అడ్డంకులు–అభివృద్ధిపై రాజకీయాలు...

అభివృద్ధి పనులను అడ్డుకోవడమే లక్ష్యంగా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే ఏలూరి విమర్శించారు. పీపీపీ విధానం అర్థం చేసుకోలేని వారు ప్రజలకు మేలు చేసే ప్రతి కార్యక్రమాన్ని అడ్డుకుంటున్నారని అన్నారు.

అత్యాధునిక పరిశ్రమపై అనవసర విమర్శలు

సాక్షి పత్రికలో వచ్చిన కథనాన్ని ప్రస్తావిస్తూ, అటానమస్ షిప్ బిల్డింగ్ పరిశ్రమ ద్వారా ఏఐ ఆధారిత మానవ రహిత వాహనాలు, నీటి అడుగున నడిచే యంత్రాలు అభివృద్ధి చేయనున్నారని తెలిపారు. ఇంత కీలకమైన పరిశ్రమపై కూడా విమర్శలు చేయడం దురదృష్టకరమని అన్నారు.

గత పాలన వైఫల్యాలు...

గత ఐదేళ్లలో ఒక్క హార్బర్ కూడా పూర్తికాలేదని, ఒక్క పోర్టును కూడా వినియోగంలోకి తీసుకురాలేకపోయారని విమర్శించారు. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులను తరిమివేసిన ఘటనలను గుర్తుచేశారు.

పెట్టుబడులకు స్వర్గధామంగా ఏపీ

ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని పెట్టుబడులకు ఆకర్షణీయ కేంద్రంగా మార్చిందని తెలిపారు. గూగుల్, అర్సెలర్ మిట్టల్ వంటి అంతర్జాతీయ సంస్థలను రాష్ట్రానికి తీసుకువచ్చామని చెప్పారు.

అసహనం వల్ల విమర్శలు

ఏపీకి పెట్టుబడులు వరుసగా వస్తుండటాన్ని చూసి వైసీపీ నేతలు అసహనం వ్యక్తం చేస్తూ అసత్య విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మండిపడ్డారు. రాష్ట్ర అభివృద్ధి పట్ల కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

రెండు రూపాయలకే 20 లీటర్ల మంచినీరు కమిషనర్ రవీంద్రబాబు



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఏప్రిల్ 4)

పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు పాత ఎంఆర్ఓ కార్యాలయం (అంజనేయస్వామి ఆలయం వెనుక) వద్ద నాంది వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను తిరిగి ప్రారంభించినట్లు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు తెలిపారు. గుండ్లకమ్మ నది నుండి నీటిని శుద్ధి చేసి సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. 20 లీటర్ల నీటిని రూ.2కే అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు ప్లాంట్ పనిచేస్తుందని, ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు.

మండలాభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఏప్రిల్ 4)

మండలాభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఎంపీపీ కోమట్ల అంకమ్మరెడ్డి సూచించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ఎంపీపీ కోమట్ల అంకమ్మరెడ్డి అధ్యక్షతన ఎంపిడిఓ కే ధనలక్ష్మి ఆధ్వర్యంలో తహశీల్దార్ ప్రభాకరరావు పర్యవేక్షణలో మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. సమావేశంలో వ్యవసాయ, ఆర్‌డబ్ల్యూఎస్, ఉపాధిహా మీ, విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పశువైద్యశాఖల అధికారులు తమ తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కె.ధనలక్ష్మి మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజల సాధారణ సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులతో పాటు ప్రత్యేక అధికారులు దృష్టి సారించి మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ప్రస్తుతం వేసవి కాలం ప్రారంభమైనందున వైద్య సిబ్బంది గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి టి లక్ష్మీ ప్రసన్న, ఎపిఎమ్ సుబ్బారావు, ఎంపిటిసి మరపాల రాంబాబు, పిఆర్ఏఈ దాసు, హౌసింగ్ ఏఈ రాజశేఖర్, ఎపిఓ లక్ష్మీ కుమారి, ఎంఈఓ అజయ్ బాబు, వైద్యాధికారులు నరేంద్ర, సాయి శ్రీ చరణ్, ఐసిడిఎస్ అదికారి వాణిశ్రీ, ఎవో పూర్ణచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

గడ్డం నవీన్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 4)

మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గడ్డం నవీన్ కు కిడ్నీలో రాళ్లు ఏర్పడడంతో ఒంగోలులోని వెంకటరమణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు శస్త్రచికిత్స చేయించుకుని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న కందుకూరు మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం ఒంగోలులోని 60 అడుగుల రోడ్డులో గల నవీన్ ఇంటికి వెళ్లి పరామర్శించి ఆపరేషన్ జరిగిన విధానం, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ సూచించిన సలహాలు పాటించి ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని నవీన్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివరాం వెంట నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ మాజీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, కందుకూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దువ్వూరి రమేష్ చంద్ర, కందుకూరు నియోజకవర్గ తెలుగురైతు కమిటీ మీడియా కో ఆర్డినేటర్ దివి శ్రీధర్ బాబు, తదితరులు ఉన్నారు.

అమరావతికి చట్టబద్ధతకు మద్దతుగా భీమవరంలో భారీ బైక్ ర్యాలీ

జై అమరావతి నినాదాలతో మార్మోగిన మండలం

(షణ్ముఖ వెలుగు, ఇంకొల్లు, ఏప్రిల్ 4)



అమరావతికి చట్టబద్ధత ఆమోదం లభించిన నేపథ్యంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో శనివారం ఇంకొల్లు మండలం భీమవరం గ్రామంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పార్టీ శ్రేణులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని "జై అమరావతి.. జై జై అమరావతి" అంటూ నినాదాలతో ప్రాంతాన్ని మార్మోగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ, అమరావతి చట్టబద్ధత ఆమోదం తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టుదల, దూరదృష్టి వల్లే ఈ చారిత్రాత్మక విజయం సాధ్యమైందని అన్నారు. అమరావతి రాజధాని నిర్మాణం కేవలం పరిపాలన కేంద్రం మాత్రమే కాకుండా రాష్ట్ర అభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడంలో, ఉద్యోగ అవకాశాల సృష్టిలో అమరావతి కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. గతంలో అమరావతి అభివృద్ధిని అడ్డుకోవడానికి చేసిన ప్రయత్నాలు రాష్ట్రానికి నష్టం కలిగించాయని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ర్యాలీ భీమవరం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాగి, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనడం విశేషం. పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొని అమరావతికి తమ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగి, అమరావతి పట్ల ప్రజల్లో ఉన్న అభిమానం, నిబద్ధతను ప్రతిబింబించిందని స్థానికులు పేర్కొన్నారు.



మేదరమెట్లలో అగ్నిప్రమాదం ఎగసిపడిన మంటలు







(షణ్ముఖ వెలుగు, మేదరమెట్ల, ఏప్రిల్ 4)

మండలంలోని మేదరమెట్ల గ్రామంలో ఫ్లైఓవర్ సమీపంలో శనివారం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఆలీబాబా పాత కాగితాలు, ప్లాస్టిక్ వస్తువులను నిల్వ గౌడౌన్‌లో ఉంచాడు. ఈ క్రమంలో అగ్ని ప్రమాదం సంభవించడంతో మంటలు ఎగిసిపడ్డాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారులు సంఘటనా స్థలాన్ని చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. కేర్ లెస్ స్మోకింగ్ వల్ల అగ్ని ప్రమాదం జరిగిందని అగ్నిమాపక శాఖ అధికారి వెంకట్రావు తెలిపారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.1,20,000 వరకు వరకు నష్టం వాటిల్లిందన్నారు. రూ.2,80,000 విలువైన పాత ప్లాస్టిక్ సామాగ్రిని కాపాడినట్లు ఆయన పేర్కొన్నారు.

కిమ్స్‌లో అరుదైన వ్యాధికి శస్త్ర చికిత్స

అనకొండను తలపించే భారీ పెద్ద ప్రేగు

విజయవంతమైన శస్త్రచికిత్స

యువకుడికి పొట్టలో 15 కేజీల మలం చేరిక



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 4)

25 సంవత్సరాలు గల బాలుడు గత పది రోజులు తీవ్ర కడుపు నొప్పి, పొట్ట ఉబ్బరం, ఆయాసం, వాంతులు, మలబద్ధకం వలన కిమ్స్ హాస్పిటల్ నందు ప్రముఖ గ్యాస్ట్రో, లాప్రోస్కోపిక్ సర్జన్ డా పెరుమాళ్ళ కార్తీక్ బాబుని సంప్రదించారు. యువకుడికి పరీక్షలు నిర్వహించిన అనంతరం బాలుడికి (సిగ్మాయిడ్ కొలన్) అనే పెద్ద ప్రేగు మడత పడి పెద్ద ప్రేగులో సుమారు 15 కేజీ బరువు గల మలం పేరుకుపోయి ఉందని వైద్యులు నిర్ధారించారు. దీనివలన బాలుడికి మలభద్ధకం, వాంతులు, కాలిగాయని వైద్యులు చెప్పారు. బాలుడికి డాక్టర్ కార్తీక్ బాబు (గ్యాస్ట్రో, లాప్రోస్కోపిక్ సర్జన్) డాక్టర్ ఏ రామకృష్ణ (అనస్థీషియా) శస్త్రచికిత్స నిర్వహించి ఆ ప్రేగును తొలగించడం జరిగింది. తద్వారా బాలుడికి ప్రాణాపాయ పరిస్థితి నుంచి కాపాడం జరిగిందని వైద్యులు తెలిపారు. సిగమయిడ్ వాలవుల్స్ అను వ్యాధి వలన ఈ పెద్ద ప్రేగు మడత పడడం జరుగుతుందని తద్వారా ప్రేగు వాపు మరియు మలం చేరడం కొంతమంది లో జరుగుతుందని కానీ ఇంత స్థాయిలో 15కేజీ మలం చేరడం ప్రపంచంలో చాలా అరుదైన పరిస్థితిగా డా పెరుమాళ్ళ కార్తీక్ బాబు వెల్లడించారు. ఈ సందర్భంగా మెడికల్ డైరెక్టర్ డాక్టర్ తూము హరిరెడ్డి మాట్లాడుతూ ఆపరేషన్ చేసిన బృందాన్ని, ఆపరేషన్, ఐసీయూ బృదాన్ని అభినందిస్తూ ఇటు వంటి క్లిష్ట పరిస్థితి, అరుదైన శస్త్రచికిత్స చేసి రోగిని కాపాడినందుకు అయన వైద్య బృందానికి అభినందనలు తెలియచేసారు. చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కే అంకిరెడ్డి మాట్లాడుతూ ముందుగా డాక్టర్ కార్తీక్ బాబు పెరుమాళ్ళ వైద్య బృందన్ని అభినందిస్తూ ఇలాంటి వైద్య సేవలు అందించడంలో తమ వైద్య బృందం ఎల్లప్పుడూ అత్యానుదికమైన వైద్య సేవలతో ఎప్పుడు ముందు ఉంటుందని తెలిపారు.



షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com

జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న కుట్రలకు అంతులేకుండా పోతోంది

కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 4)
అభివృద్ధిని అడ్డుకోవాలన్న దుర్బుద్ధితో జగన్మోహన్ రెడ్డి చేస్తున్న కుట్రలకు అంతులేకుండా పోతోందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు విమర్శించారు. నెల్లూరు జిల్లా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పై వైసిపి నీచ రాజకీయాలు చేస్తోందంటూ శనివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ సుమారు 288 కోట్లతో అభివృద్ధి చేసిన జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ లో ఆధునిక మౌలిక వసతులన్నీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 1250 చేపల పడవలను సురక్షితంగా నిలిపేలా, ప్రతి ఏడాది 41 వేల టన్నుల చేపలు దిగుబడి చేసేలా సౌకర్యాలు కల్పించడంతో 25 వేల మత్స్యకార కుటుంబాలు సంతోషంగా ఉన్నాయన్నారు. అలాగే అటానమస్ మారిటైమ్ షిప్ యార్డ్, సిస్టమ్స్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు ద్వారా జువ్వలదిన్నె వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. అలాగే దేశీయ రక్షణ తయారీ సామర్థ్యాలను పెంచేందుకు 45 కోట్ల పెట్టుబడితో అభివృద్ధి చేస్తుండగా, వెయ్యి మందికి ఉద్యోగాలు రాబోతున్నాయన్నారు. అయితే పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ (పీపీపీ) విధానాన్ని అర్థం చేసుకోలేని జగన్మోహన్ రెడ్డి, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ విషయంలో నీచంగా ప్రవర్తిస్తున్నారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అటానమస్ షిప్ బిల్డింగ్ పరిశ్రమ ఏర్పాటు అవుతుంటే లేనిపోని ఆరోపణలు చేయటం తగదన్నారు. ఐదేళ్లు అధికారంలో ఉండి ఒక్క హార్బర్ నిర్మాణాన్ని కూడా పూర్తి చేయలేదని, ఒక్క పోర్టును కూడా వినియోగంలోకి తీసుకు రాలేదని నాగేశ్వరరావు విమర్శించారు. రాష్ట్రానికి వచ్చిన అనేక పరిశ్రమల్ని, పెట్టుబడులను అడ్డగోలుగా తరిమేసిన చరిత్ర జగన్మోహన్ రెడ్డి ది అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత గూగుల్, ఆర్సెల్ మిట్టల్ లాంటి భారీ పెట్టుబడులను తీసుకొచ్చామన్నారు. ఏపీకి పెట్టుబడులు రావడం చూసి, కడుపు మంటతో వైసిపి నీచమైన విమర్శలతోపాటు అవాస్తవాలు ప్రచారం చేస్తోందని అన్నారు.

టీటీడీ చైర్మన్ తొలగింపు కోరుతూ ప్రత్యేక పూజలు



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఏప్రిల్ 4)
హిందువుల అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రం తిరుమల ప్రతిష్టను కాపాడటానికి బి ఆర్ నాయుడును వెంటనే టీటీడీ చైర్మన్ పదవి నుండి తొలగించాలని మండల కన్వీనర్ మున్నం నాగేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని శ్రీ భవనారాయణ స్వామి దేవాలయంలో ఆధ్వర్యంలో టీటీడీ గౌరవ పరిరక్షణ ఇటీవల కాలంలో తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బి.ఆర్ నాయుడు ప్రవర్తన, ఆయన చేసిన వ్యాఖ్యలు టీటీడీ ప్రతిష్టను దిగజార్చే విధంగా ఉన్నాయని చైర్మన్ బి.ఆర్. నాయుడు తోలిగించాలని కోరుతూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ హిందువుల అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రం తిరుమల ప్రతిష్టను కాపాడటానికి, బి.ఆర్. నాయుడును వెంటనే టీటీడీ చైర్మన్ పదవి నుండి తొలగించాలని రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా, భక్తి మరియు ధర్మం ప్రాతిపదికన బోర్డు నిర్ణయాలు ఉండాలని స్పష్టం చేశారు. కోట్లాది మంది భక్తుల ఆరాధ్యదైవమైన వేంకటేశ్వర స్వామి వారి ఆలయ పవిత్రతను కాపాడటం మన అందరి బాధ్యత అన్నారు. టీటీడీ చైర్మన్ హోదాలో ఉండి వివాదాస్పదంగా ప్రవర్తించడం అక్షేపణీయమని, ఇప్పటికైనా ఈ విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని ఆయనను బాధ్యతల నుండి తప్పుకునేలా చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కొల్లా వెంకట సుబ్బారావు, కె గోవిందు, కోల్నాటి కొండలు, కుక్కల రమణారెడ్డి, అక్కల రవి, పాదర్తి ప్రకాష్, కె వెంకటేశ్వర్లు, షైదా, పి వెంకటరామయ్య, పి శ్రీను, ఏ శ్రీను. బలరామ్, కె నాసరయ్య, అమర శ్రీను, ఎం బాబురావు, విజయ్, తిమోతి, జాఫర్, బ్రహ్మం, డేనియల్, ఎం అంకిరెడ్డి, బి జనార్ధన్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా చక్రస్నానం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 4)
కేశవ స్వామి పేట ప్రసన్న చెన్నకేశవ స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం చక్రస్నాన మహోత్సవం కనుల పండుగగా నిర్వహించారు. అర్చక స్వామి పరాంకుశం రమానాథ చక్రవర్తి బృందం, సుదర్శన చక్ర తాళ్వార్ స్వరూపాన్ని మంత్రపూర్వకంగా, ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కోనేరులో ముమ్మార్లు తీర్థం ఆడించారు. ఇందులో భాగంగా పలువురు భక్తులు సుదర్శన చక్రంతో పాటు, నీళ్లలో మునుగుతూ స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి రావెళ్ల శివశంకర్, , శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామిఆలయ భక్త బృంద ప్రతినిధులు కొప్పరావూరి సురేష్, ,కుర్రా ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా యజ్ఞ పూర్ణాహుతి జరిగింది. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులకు అన్నదానం నిర్వహించారు.

ఫ్రంట్ ఆఫీస్ కోఆర్డినేటర్ ఉద్యోగ పరీక్ష రద్దు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 4)
ఈ సంవత్సరం ఫిబ్రవరి 15వ తేదీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ లో రెగ్యులర్ ప్రాతిపదికన ఫ్రంట్ ఆఫీస్ కోఆర్డినేటర్ ఉద్యోగానికి నిర్వహించిన పరీక్షను రాష్ట్రం న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశాల ప్రకారం రద్దు చేస్తున్నట్టు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్, జిల్లా ఇంచార్జ్ ప్రధాన న్యాయమూర్తి టి రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల ప్రకారం మరలా పరీక్షలు నిర్వహించే తేదీలను వాటి యొక్క వివరాలను త్వరలోనే తెలియజేస్తామని తెలిపారు.

ఇరాన్ పై ఇజ్రాయిల్, అమెరికా దాడులు అపాలి

పేదలు, కార్మికుల ఉపాధి ని కాపాడాలి
నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం
సిపిఐ (యంఎల్) న్యూ డెమో క్రసీ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 4)
గల్ఫ్ దేశాలలోని చమురు సంపద పై ఆధిపత్యం కోసం ఇరాన్ పై ఇజ్రాయెల్, అమెరికా చేస్తున్న అనాగరిక యుద్ధాన్ని అపాలని, యుద్ధం వలన ఉపాధి కోల్పోతు న్న కార్మికులు,వలస కార్మికుల ఉపాధి ని కాపాడాలని సిపిఐ (యం ఎల్) న్యూ డెమోక్రసి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సి యస్ సాగర్ డిమాండ్ చేశారు. యుద్ధం ప్రారంభమై 36 రోజులు గడిచిన సందర్భంగా ఈ (శనివారం) రోజు సింగరాయకొండ మండల కేంద్రంలో అమరవీరుల స్థూపాల వద్ద సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా చేస్తున్న దురాక్రమ యుద్ధానికి వ్యతిరేకంగా "సదస్సు" జరిగింది. ఈ సందర్భంగా నల్లజెండాలతో యుద్ధం ఆ పాలని,పేద ప్రజల కార్మికుల ఉపాధిని కాపాడాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా కామ్రేడ్ సి ఎస్ సాగర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 28వ తేదీన ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా ప్రారంభించిన యుద్ధం వలన భారతదేశంలోని వంట గదులు కేసు మంటలు చెలరేగుతున్నాయని గ్యాస్ కొరత వలన అనేక పరిశ్రమలు, రెస్టారెంట్లు, హోటళ్లు, చిన్న చిన్న పరిశ్రమలు మూతబడి కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని, అందువలన భారత ప్రభుత్వం జోక్యం చేసుకొని యుద్ధం ఆపేందుకు కృషి చేయాలని కోరారు. ఇజ్రాయెల్, అమెరికా సామ్రాజ్యవాదుల దాడిని ప్రతిఘటిస్తున్న ఇరాన్‌కు, ఇరాన్ ప్రజలకు అండగా నిలవాలని భారత ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ సదస్సుకు అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకెఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె నాంచార్లు అధ్యక్షత వహించారు. ఇంకా ఈ సదస్సులో ఐయఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ మోహన్, ఏఐయఫ్‌టియు జిల్లా నాయకులు యస్‌కె భాషా, తదితరులు మాట్లాడారు.

ప్రజా సమస్యలపై అవగాహన

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 4)
ప్రభుత్వ సూచనల మేరకు డీటీసీపీ వారి ఆదేశాలనుసరించి డీస్ మక్బూల్ అహ్మద్, డిప్యూటీ డైరెక్టర్, యం మక్షేంద్ర, అసిస్టెంట్ డైరెక్టర్ వారు, పి మధు కుమార్, రీజనల్ డిప్యూటీ డైరెక్టర్, గుంటూరు వారు, ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలో అమలులో ఉన్న లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్, ప్రజా ఫిర్యాదులకు సంబంధించిన అంశాలను పరిశీలించుటకు ఒంగోలు నగరపాలక సంస్థ అధికారులతో కలిసి స్కూలు, బిల్డర్లు, ప్రజల సమక్షంలో యన్టి టీఆర్ కళాపరిషత్ లో ఓపెన్ ఫోరం నిర్వహించారు. ఈ ఓపెన్ ఫోరంలో 23.3 స్కీమ్ అమలులో ఉన్న సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సూచనలను ప్రత్యక్షంగా స్వీకరించి, వాటిపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. సమస్యల సత్వర పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టవలసిందిగా సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేసివున్నారు. అనంతరం ఎస్ఆర్ఎస్ స్కీమ్కు సంబంధించిన సమస్యలను పరిశీలించి, అర్హత కలిగిన దరఖాస్తులకు వెంటనే ఆమోదం మంజూరు చేయడంతో పాటు సంబంధిత దరఖాస్తుదారులకు ప్రొసీడింగ్స్ కాపీలు అందజేసారు. కావున, ఎస్ఆర్ఎస్ స్కీమ్కు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 23వ తేదీతో ముగియనున్నందున, నగర ప్రజలు ప్రభుత్వం కల్పించిన ఈ ప్రత్యేక అవకాశాన్ని వినియోగించుకొని గడువు తేదీకి ముందుగానే తమ దరఖాస్తులను సమర్పించాల్సిందిగా సూచించారు. ఈ సమావేశంలో ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ కే వెంకటేశ్వరరావు, రసూల్, నగరంలోని బిల్డర్లు పాల్గొన్నారు.





చెన్నారెడ్డిపల్లిలో ఘనంగా అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఏప్రిల్ 4)
మండలంలోని చెన్నారెడ్డిపల్లి గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గ్రామంలోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో 29 అడుగుల ఎత్తు గల భారీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శనివారం అత్యంత వైభవోపేతంగా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ ప్రతిష్ట కార్యక్రమం వేదమంత్రాల సాక్షిగా శాస్త్రోక్తంగా వేదపండితులు ఓరుగంటి పవన్ కుమార్ శర్మ, ఓరుగంటి శ్రీరామ్ శర్మల మంత్రోచ్ఛారణల నడుమ వీరాంజనేయ విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో భక్తుల మధ్య యంత్ర స్థాపన, విగ్రహ ప్రతిష్ట వంటి కార్యక్రమాలు ఘనంగా చేశారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి గిద్దలూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ పార్టీ ఇన్చార్జి అన్నా వెంకట రాంబాబు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. వీరాంజనేయ సేవా సమితి ప్రతినిధులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన విధంగా వసతులు ఏర్పాటు చేశారు. విగ్రహ ప్రతిష్ట అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి భక్తులు, బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు.



బార్ అసోసియేషన్ అధ్యక్షులు బ్రహ్మారెడ్డికి అభినందనలు



(షణ్ముఖ వెలుగు, బద్వేలు, ఏప్రిల్ 4)
బద్వేల్ పట్టణంలో ఇటీవల జరిగిన బార్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికలలో అధ్యక్షులుగా నియమితులైన దేవిరెడ్డి బ్రహ్మారెడ్డిని శనివారం బద్వేల్ పట్టణానికి చెందిన ఆవోపా సెక్రెటరీ సి వి నాగేశ్వరరావు, దుంపల ఓబుల్ రెడ్డి, చంద్రశేఖర్, వర్మ, ఇమ్మానుయేలు తో పాటు పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో సత్కరించి స్వీట్ బాక్స్ అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ బద్వేల్ ప్రాంతంలోని పేద, మధ్య తరగతి ప్రజలకు అవసరమైన వారికి ఉచిత న్యాయ సలహాలు అందజేస్తూ కృషి చేయాలని వారు కోరారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

ఒక బ్యారెన్‌కి సరిపడ 1200 కర్రలను ఒకే గుర్రం మీద అల్లిన దావిదమ్మా

మహిళను సన్మానించిన కమ్మవారి సేవా సమాఖ్య చైర్మన్ మండవ మురళీకృష్ణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 4)

ఒంగోలు మండలం ఉలిచి గ్రామానికి చెందిన కొమ్ము దావీదమ్మ అనే పొగాకు మహిళా కూలి ఈ రోజు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటలకి ఒక బ్యారెన్‌కి సరిపడ 1200 కర్రలను ఒకే గుర్రం మీద అల్లటం గొప్ప విషయమని, శ్రమైక జీవన సౌందర్యంకి ఈ మహిళ నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య చైర్మన్ మండవ మురళీకృష్ణ అన్నారు. ఈ విధంగా అల్లిన మొట్టమొదటి మహిళా శ్రామికురాలు దావీదమ్మ అని అన్నారు. ఉలిచి గ్రామానికి చెందిన యర్రంనేని వెంకట శేషయ్యకు చెందిన బ్యారెన్ దగ్గర కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమెను సత్కరించి మెమెంటో, బహుమతి, స్వీట్లు అందించారు. ఈ కార్యక్రమంలో కమ్మవారి సేవా సంఘం 13 క్లబ్ చైర్మన్ పాటిబండ్ల వెంకటేశ్వర్లు, గుండ్లకమ్మ సామాజిక సాహిత్య సేవా సమాఖ్య అధ్యక్షుడు మండవ సుబ్బారావు, చుంచు సింగయ్య, ఎర్రంనేని వెంకట శేషయ్య, మన్నె హరి, మండవ మల్లికార్జున, కొండమూడి బ్రహ్మయ్య, కావూరి అశోక్, చోడవరపు శ్రీను, పొగాకు రైతులు, కూలీలు పాల్గొని ఆమెని అభినందించారు.

డిఈ మాకినేని హరిబాబుపై ఆరోపణలు అవాస్తవం

వ్యక్తిగత స్వార్థం కోసమే విద్యుత్ శాఖ పరువు తీస్తున్నారు
సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినందుకే వెంకటేశ్వరరెడ్డిని సస్పెండ్ చేశారు
మీడియా సమావేశంలో విద్యుత్ అధికారుల వెల్లడి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 4)

విద్యుత్ శాఖ ఒంగోలు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న మాకినేని హైదరాబాద్ సంస్థ కోసం ఎంతో కష్టపడి పని చేస్తున్నారని, సోషల్ మీడియాలో ఆయన పై వస్తున్న ఆరోపణలన్నీ నిరాధారమైనవని విద్యుత్ ఉద్యోగులు పేర్కొన్నారు. ఒంగోలులోని కర్నూల్ రోడ్‌లో గల విద్యుత్ కార్యాలయంలో శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రూరల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తోట శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యుత్ శాఖలో ఒకే కుటుంబంగా పనిచేస్తున్న తమపై కుల ఆరోపణలు చేయడం, మాకినేని హరిబాబును హరిబాబు చౌదరి అని సంబోధించడం విడ్డూరంగా ఉందన్నారు. కేవలం ఒక వ్యక్తి తన స్వార్థం కోసం విద్యుత్ శాఖ ను నవ్వులు పాలు చేసేందుకు ప్రయత్నించడం ఎంతవరకు సబబు గాని ప్రశ్నించారు. ఒంగోలు టౌన్ డి ఈ ఆపరేషన్ కె.వి పాండురంగారావు మాట్లాడుతూ అసిస్టెంట్ లైన్మెన్ గా పనిచేస్తున్న వెంకటేశ్వర్ రెడ్డి అనే ఉద్యోగి సంస్థ అనుమతులు లేకుండా పడుచోట్ల పనిచేస్తూ పనిష్మెంట్ మీద లింగంగుంట అసిస్టెంట్ లైన్మెన్ గా బదిలీ చేయడం జరిగిందన్నారు. అయితే తనను ఒంగోలులోని విధులు నిర్వహించేలా ఉన్నతాధికారుల నుండి లెటర్ కూడా తీసుకువచ్చారన్నారు. లింగంగుంటలో విద్యుత్ ఉద్యోగుల లోటును గమనంలో ఉంచుకొని వచ్చే సాధారణ బదిలీలలో ఒంగోలు బదిలీ చేస్తానని హరిబాబు, వెంకటేశ్వర రెడ్డికి హామీ ఇచ్చినప్పటికీ, సోషల్ మీడియా వేదికగా లంచం పేరుతో విద్యుత్ శాఖ పరువు తీశారని అందుకే అతనిని విధులనుండి సస్పెండ్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. దీనిలో మాకినేని హరిబాబు తప్పు లేదని, ఇది కేవలం వ్యక్తిగత స్వార్థమేనని పేర్కొన్నారు. సమావేశంలో చీమకుర్తి డి ఈఈ ఆపరేషన్ మోహన్ రావు, బహుజన ఇంజన్ జిల్లా కార్యదర్శి టి చంద్రశేఖర్, డి వన్ ఒంగోలు ఏఈ ఆపరేషన్ ఎం వెంకటేశ్వర్లు, 327 యూనియన్ డివిజన్ అధ్యక్షులు కే రవి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే ఏలూరికి పెన్షనర్లు వినతి

సీఎం దృష్టికి సమస్యలను తీసుకెళ్లాలని కోరిన పెన్షనర్లు





(షణ్ముఖ వెలుగు, ఇంకొల్లు, ఏప్రిల్ 4)

ఇంకొల్లు, మార్టూరు మండలాలకు చెందిన ప్రభుత్వ పెన్షనర్లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును కలిసి వేరువేరుగా వినతిపత్రాలు అందజేశారు. పెన్షనర్ల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక అంశాలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పెన్షనర్లు మాట్లాడుతూ, గతంలో అమలులో ఉన్న పలు సౌకర్యాలను పునరుద్ధరించాలని కోరారు. ముఖ్యంగా అదనపు పెన్షన్ శాతాలను మునుపటి విధంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. 70, 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారికి ఇచ్చే శాతాలను తగ్గించడంతో తమకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. అలాగే, పెన్షనర్ లేదా వారి జీవిత భాగస్వామి మరణించినప్పుడు అందించే ఫ్యూనరల్ ఛార్జీలను పెంచాలని కోరారు. ప్రస్తుతం ఉన్న సహాయం ఖర్చులకు సరిపోవడం లేదని, మునుపటి విధంగా ఒక నెల పెన్షన్ మొత్తాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. కమ్యూటేషన్ రీస్టోరేషన్ కాలాన్ని తగ్గించాలని కూడా కోరారు. ప్రస్తుత విధానంలో పెన్షనర్లకు నష్టం జరుగుతోందని, ఇతర రాష్ట్రాల మాదిరిగా కాలాన్ని తగ్గించాలని సూచించారు. ఇంకా 12వ పీఆర్‌సీని వెంటనే ఏర్పాటు చేసి మధ్యంతర ఉపశమనం ప్రకటించాలని, జూనా కార్డు ద్వారా క్యాష్‌లెస్ వైద్యం సులభంగా అందేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రాల్లో పేర్కొన్నారు. పెన్షనర్ల సమస్యలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి ఈ అంశాలను తీసుకెళ్తానని తెలిపారు.

7న కందుకూరులో గంజాయి, డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీని జయప్రదం చేయండి

టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ రవికుమార్

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 4)

యాంటీ డ్రగ్స్ ఫోరం ఆధ్వర్యంలో జరిగే జిల్లా వ్యాప్త జన చైతన్య జీపు యాత్ర ఈ నెల 7న కందుకూరు చేరుకుంటుంది. ఈకార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలిపారు. యాత్రకు సంబంధించిన పోస్టర్ను ప్రిన్సిపల్ రవికుమార్, కళాశాల అధ్యాపకులు రాజగోపాల్, యాంటీ డ్రెస్ ఫోరం కన్వీనర్ వినోద్, ఎస్ఎఫ్ఐ నాయకులు అక్షయ్ ఆవిష్కరించారు. కన్వీనర్ వినోద్ మాట్లాడుతూ ప్రస్తుతం గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం సమాజానికి పెద్ద ముప్పుగా మారిందని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ,యువతను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ మాఫియా తమ వల విస్తరిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. యువతే దేశ భవిష్యత్తు అయినప్పటికీ, వ్యసనాలకు బానిసలుగా మారుతున్న పరిస్థితి సమాజానికి తీవ్రమైన ప్రమాదాన్ని కలిగిస్తోందని తెలిపారు. గంజాయి సమస్యను వ్యక్తిగత సమస్యగా కాకుండా ఒక పెద్ద సామాజిక సమస్యగా గుర్తించి సమిష్టిగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ప్రస్తుతం డ్రగ్స్ వ్యసనం విద్యార్థులు, యువతలో పెరుగుతున్నందున ఇది అత్యంత ఆందోళనకర విషయమని పేర్కొన్నారు. చదువుకునే వయస్సులోనే మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్న విద్యార్థులు ఆరోగ్యపరంగా, మానసికంగా మరియు సామాజికంగా నష్టపోతున్నారని తెలిపారు. డ్రగ్స్ సమస్యను కేవలం పోలీస్ చర్యలతో మాత్రమే పూర్తిగా అరికట్టడం సాధ్యం కాదని, సమాజంలోని అన్ని వర్గాలు, విద్యార్థులు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు, కార్మిక సంఘాలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, మేధావులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. యాత్రలో ప్రతి ప్రాంతంలో ప్రజలతో, ముఖ్యంగా విద్యార్థులు మరియు యువతతో ప్రత్యక్షంగా సమావేశాలు నిర్వహించి మాదకద్రవ్యాల వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. విద్యాసంస్థల పరిసరాలను డ్రగ్స్ రహిత ప్రాంతాలుగా మార్చే దిశగా చర్యలు తీసుకుంటామని, ప్రతి ప్రాంతంలో యాంటీ డ్రగ్స్ ఫోరంలను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

శ్రీ నెమలిగుండ్ల రంగని సేవలో 'అన్నా' దంపతులు

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఏప్రిల్ 4)

మండలంలోని జెపి చెరువు గ్రామ సమీపంలో ఉన్న శ్రీనెమలిగుండ్ల రంగనాయకస్వామి వారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు, దుర్గాకుమారి దంపతులు శనివారం స్వామి వారిని దర్శించుకున్నారు. స్థానిక నాయకులు, అర్చకస్వాములు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ నెమలి గుండం పుష్కరిణిలో పవిత్ర జలాలను తలపై చల్లుకుని, తమ ఇంటి ఇలవేల్పు, తమ ఆరాధ్యదైవమైన శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి మూల విరాట్ (స్వయంభువు)ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల కోర్కెలను తీర్చే రంగనాయకస్వామి వారిని, బ్రహ్మోత్సవం సమయంలో దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.









మద్దిపాడులో పర్యటించిన ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్

(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, ఏప్రిల్ 4)

మండలంలో ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ శనివారం విస్తృతంగా పర్యటించారు. తొలుత మండలంలోని నెలటూరు గ్రామంలో గ్రామ స్వర్ణ కార్యాలయంను ఎమ్మెల్యే బి ఎన్ విజయ్‌కుమార్ ప్రారంభించారు. తదుపరి వెల్లంపల్లి గ్రామంలో హిందూ స్మశానంను పరిశీలించి, గుండ్లపల్లి గ్రామంలో రైతు సేవ కేంద్రం, సబ్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మద్దిపాడు మండల అధ్యక్షులు ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, అడక స్వాములు, సీనియర్ టిడిపి నాయకులు పోతినేని శ్రీనివాసరావు (పి.యస్.ఆర్), మదంపల్లి శ్రీనివాసరావు, మల్లవరం వెంకటేశ్వరస్వామి ఆలయ మార్నేని రాఘవ, తదితర నియోజకవర్గ, మండల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.







